# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 293 | ఆదివారం | 23 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in




## తెలంగాణపై కుట్రలు..!

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో అధికారం బీఆర్‌ఎస్‌దేనని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సింగిల్‌గా అధికారంలో వస్తామని ఉద్ఘాటించారు. బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయని.. అలానే సిరిసంపదలు ఉన్న తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. గోదావరి కన్నీటి గోస పేరిట గోదావరిఖని నుంచి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెలే కోరుకంటి చందర్ మహా పాదయాత్ర చేపట్టారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు శనివారం కోరుకంటి చందర్ మహా పాదయాత్ర ద్వారా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు.పాదయాత్ర చేసి వచ్చిన వారితో కేసీఆర్ సమావేశమయ్యారు .ఈ సందర్భంగా కేసీఆర్ కీలక కామెంట్స్ చేశారు. పదేళ్లు తమ హయాంలో తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఇప్పుడు సమస్యల వలయంలో తెలంగాణ చిక్కుకుందని చెప్పారు. ఆనాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం తాను ఎక్కడ వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని కేసీఆర్ తెలిపారు. తెలంగాణకు ఆనాడు దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మోసం చేసిందని కేసీఆర్ విమర్శించారు. ఏపీలో కూటమి లేకుంటే సీఎం చంద్రబాబు గెలిచేవారు కాదని చెప్పారు. బలవంతంగా తెలంగాణను ఆంధ్రాలో కలిపారని మండిపడ్డారు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదని చెప్పారు. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలని ఉద్ఘాటించారు. తెలంగాణ హక్కుల కోసం బీఆర్ఎస్ నేతలు పోరాడాలని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని ధ్వజమెత్తారు. మేనిఫెస్టోలో పెట్టకపోయిన రైతుబంధు, కల్యాణ లక్ష్మీ పథకాలను ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని కేసీఆర్ ఉద్ఘాటించారు.



- కాంగ్రెస్, బీజేపీలు పోటీ..?
- బీఆర్ఎస్ ది రెండో స్థానమో లేక.. మూడో స్థానమో తెలియని పరిస్థితి..?
- మరో వైపు బీజేపీ క్రమ క్రమంగా తన బలం పెంచుకుంటూ వస్తోంది.!
- ఏడాది కాంగ్రెస్ పాలన తర్వాత ఆ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది..?

# బీజేపీ వైపు యాంటి కాంగ్రెస్ ఓటింగ్..?

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :

రాజకీయాల్లో మౌనం కూడా ఓ భాషే అంటారు రాజకీయ విశ్లేషకులు. మౌనం చాలా సమస్యలకు పరిష్కారం అంటారు. మౌనం అనేక భావాలకు ప్రతీక అని ఎవరికి నచ్చిన భావాన్ని వారు తీసుకోవచ్చని కూడా అంటారు. రాజకీయ మౌనం పాటిస్తూ.. అప్పుడప్పుడు పార్టీ క్యాడర్‌కు సంకేతాలు పంపుతున్న గులాబీ బాస్ కేసీఆర్ తీరు ఆ పార్టీలో చర్చకు దారి తీస్తోంది. ఎందుకంటే గతంలో ద్విముఖ పోటీగా తెలంగాణ రాజకీయాలు ఉండేవి. అందులో నెంబర్ వన్ పార్టీగా బీఆర్ఎస్, ఆ తర్వాతి స్థానాల కోసం కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడ్డాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నెంబర్ గేమ్ మారింది. పోటీలోకి బీజేపీ వచ్చింది. బీఆర్ఎస్ ది రెండో స్థానమో లేక మూడో స్థానమో తెలియని పరిస్థితి ఉంది. సాంకేతికంగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలను బట్టి చూస్తే బీఆర్ఎస్ ది రెండో స్థానం. కాని ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను బట్టి గులాబీ పార్టీ ఏ స్థానంలో ఉంది అన్న ప్రశ్న తలెత్తుతోంది.పదేళ్ల అధికార రాజకీయాలు సాగించిన బీఆర్ఎస్‌కు గత శాసన సభ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలింది. ముచ్చటగా మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ రికార్డ్ కొడదామనుకున్న కారు పార్టీకి కాంగ్రెస్ బ్రేకులు వేసి అధికార పీఠాన్ని తన్నుకుపోయింది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క ఎంపీ సీటు గెలవలేక చతికల పడింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 ఎంపీలు గెలిస్తే, బీజేపీ కూడా మిగతా 8 ఎంపీలను గెలుపించుకోగలిగింది. ఎం.ఐ.ఎం పార్టీ ఒక స్థానంలో గెలిచింది. పార్లమెంట్‌లో గులాబీ ప్రాతినిధ్యమే లేకపోయిన పరిస్థితి. మరో వైపు బీజేపీ క్రమ క్రమంగా తన బలం పెంచుకుంటూ వస్తోంది. ఇటీవల జరిగిన 3 ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరిగితే రెండు స్థానాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కాదని బీజేపీ గెలుచుకుంది. ఈ గెలుపు అటు కాంగ్రెస్‌ను, ఇటు బీఆర్ఎస్‌ను షాక్‌కు గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలను బీజేపీ గెలిపించుకుంది, పార్లమెంట్ ఎన్నికల్లో 8 మందిని గెలిపించుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరిని ఇలా బీజేపీ క్రమ క్రమంగా చాప కింద నీరులా తెలంగాణలో తన బలం పెంచుకుంటూ పోతోంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను బీజేపీ గెలుచుకోవడం ఇప్పుడు బీఆర్ఎస్‌లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఎంపీ ఎన్నిల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందన్న చర్చ ఓ వైపు నడుస్తోంది. ఇది నిజమా కాదా అన్న అయోమయంలో గులాబీ క్యాడర్ ఉంది. ఒక వేళ అదే నిజం అయితే బీఆర్ఎస్ భవిష్యత్తు ఏంటి అన్న ప్రశ్నలను పార్టీలోని లీడర్లు వారితో పాటు క్యాడర్ సంధిస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ ఏడాదిగా రాజకీయాలు చేస్తున్నాం, మరో వైపు బీజేపీ ప్రతీ ఎన్నికల్లో తన బలం పెంచుకుంటూ ముందుకు సాగుతోంది. అటు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు బీఆర్ఎస్ గెల్చుకోలేకపోయింది. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసలు బరిలోకే దిగలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ రెండో స్థానంలో ఉండి బీఆర్ఎస్ మూడో స్థానం కోసం పోటీ పడాల్సి వస్తుందన్న నిరాశలో పార్టీ నేతలు, శ్రేణులు ఉన్నాయి. అటు కేంద్రంలో ఉన్న బీజేపీ, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల మధ్య బీఆర్ఎస్ నలిగిపోతున్నట్లు పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. గత ఏడాదిగా కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది. బీజేపీని మాత్రం చూసీ చూడనట్లు గులాబీ నేతలు వ్యవహరిస్తున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలన తర్వాత ఆ పార్టీకి ప్రజల్లో వ్యతిరే కత పెరిగిందని గులాబీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆ వ్యతిరేక పవనాలు బీఆర్ఎస్ వైపు కాకుండా బీజేపీకి లాభం చేకూరేలా ఉన్నాయన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్ వ్యతిరేకతను రాజకీయ లబ్ధిగా మార్చుకునే విషయంలో గులాబీ పార్టీ వెనకపడిందన్న అభిప్రాయం పార్టీ ముఖ్య నేతల వద్ద గులాబీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడంపైన విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే కేసీఆర్ ముందుఈ విషయాలను ప్రస్తావించేందుకు ముఖ్య నేతలు

■ మిగతా 5లో..



## హక్కుల కోసం ఉద్యమ పొలికేక

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

హక్కుల కోసం తెలంగాణ నుంచే ఉద్యమ పొలికేక మొదలైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఉంది. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశాను. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నాను. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలి. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలి. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బిల్లులను కేంద్రం ఆమోదించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయి. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలి. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలి. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం

## ఆ మార్గాలను అనుసరించాల్సిందే !




**చెన్నై, తెలంగాణ ముచ్చట్లు :**

డీలిమిటేషన్‌లో అన్యాయం జరగకుండా దక్షిణాది రాష్ట్రాలు ఉమ్మడిగా పోరాటం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఫెయిర్ డిలిమిటేషన్ జేఏసీ సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలు ఉద్యోగ ఉపాధి కల్పనల్లో పాటు జీడీపీ పెరుగుదల సంక్షేమ పథకాల అమలు వంటి అన్నిటిలోనూ ముందంజలో ఉందన్నారు. బీహార్ ఒక రూపాయి కేంద్రానికి పన్ను కడితే ఆరు రూపాయలు పొందుతోందని.. ఉత్తరప్రదేశ్ రెండు 30 పైసలు పొందుతోందని తెలిపారు. అయితే కర్ణాటక 26 పైసలు, తమిళనాడు 16 పైసలు, తెలంగాణ 42 పైసలు పొందుతోందని చెప్పుకొచ్చారు. జనాభా ప్రాతపదికన డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని వెల్లడించారు. యూపీ, ఎంపీ, బీహార్ తదితర రాష్ట్రాల డామినేషన్ అంగీకరించేది లేదన్నారు. 2026లో మోడీ డీలిమిటేషన్ అమలు చేయదలిస్తే ఇందిరాగాంధీ, వాజ్‌పేయి మార్గాలు అనుసరించాలని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్ రాష్ట్రాల అంతర్గతంగా చేస్తూ మహిళా రిజర్వేషన్, ఇతర రిజర్వేషన్లు అమలుకు పూనుకోవాలని అన్నారు. ప్రస్తుత 534 సీట్లలో దక్షిణాదికి 130 సీట్లు ఉందని... అంటే 24 శాతం ఉందన్నారు. దీన్ని 33 శాతానికి పెంచాలని... ఆ విధంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లు మరింత పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ నేతలను ఎర్రగడ్డ హాస్పిటల్‌కు పంపించాలి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**



బీఆర్ఎస్ నేతలకు ధరణితో దోచుకుతినడం తప్పా ఏమి తెలవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శిం చారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయిట్‌లో బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తండ్రి చాటు కొడుకు.. మాజీ మంత్రి హరీష్ రావు మామ చాటు అల్లుడని ఎద్దేవా చేశారు. వాళ్లు కనీసం డిప్యూటీ లీడర్లు కూడా కాదని విమర్శించారు. వాళ్లతో తాము ఏం మాట్లాడతామని దెప్పిపొడి చారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అప్పుడు డమ్మీ మంత్రిగా ఉండే వారని విమర్శించారు. ఆయనను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కనీసం గుర్తు కూడా పట్టారని అన్నారు. ప్రశాంత్ రెడ్డి మెంటల్ పట్టినట్లుగా మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. ఉప్పల్, నారపల్లి ఫ్లై ఓవర్ పనులు గడ్కరీతో మాట్లాడి తాను చేపిస్తు న్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతలకు అబద్దాలతో బతకడం బాగా అలవాటైందని ఎద్దేవా చేశారు. త్వరలో ఉస్మానియా హాస్పిటల్‌కు టెండర్లు పిలుస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ నేతలకు మెంటల్.. మైండ్ పనిచేయడం లేదని విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను ఎర్రగడ్డ హాస్పిటల్‌కు పంపించాలని ఎద్దేవా చేశారు. పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన అబద్ధాలకు అసలు శిక్షలే సరిపోవని చెప్పారు. కేసీఆర్ పది లక్షల అబద్ధాలు ఆడారని విమర్శించారు. కేసీఆర్ మీద సభా హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇవ్వాలని అన్నారు. దళితుడిని సీఎం చేయకపోతే తల తీసుకుంటానని ఆయన అన్నారని గుర్తుచేశారు. కేసీఆర్‌ను తలతీసి ఇవ్వమని అడగాలని అన్నారు. లేదంటే రాజకీయాల నుంచి తప్పుకోమని చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో అర్థంలేని ప్రశ్నలు వేస్తున్నారని విమర్శించారు. సభలో హరీశ్‌రావు వేసిన ప్రశ్నే తప్పు అని చెప్పారు. ఏడేళ్ల నుంచి నారపల్లి బ్రిడ్జ కట్టలేక పోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తనపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాలను

# ఆకస్మికంగా తనిఖీ

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**

పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కరీంనగర్ ముకారాంపురం లోని ప్రభుత్వ పురాతన పాఠశాల, వాణినికేతన్ పాఠశాల, మంకమ్మతోట లోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యూలేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు.పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.

# ప్రజలను ఇబ్బంది పెడితే...అంబులెన్సు కన్నా వేగంగా వస్తాం

**-బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పేద ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే... అంబులెన్సు కన్నా వేగంగా వస్తామని...ఎంతటి వారినైనా వదిలిపెట్టకుండా...ఎంత వరకు వెళ్ళడానికైనా సిద్ధమని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి మండల కేంద్రంలోని ప్రజల నుండి అన్యూహ స్పందన లభించింది. ముందుగా మండల కేంద్రం లోని శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మండల కేంద్రంలోని అన్ని వీధుల గుండా పర్యటిస్తూ సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రం లోని బస్టాండ్ వద్ద ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేను అందించిన ఘనత పెద్ద మందడి మండలానికి దక్కిందన్నారు. ఇటు జిల్లా కేంద్రానికి అటు జాతీయ రహదారికి సమీపంలో మండల కేంద్రం ఉన్నప్పటికి అభివృద్ధి చెందడంలో మాత్రం వెనుకంజలో పడిపోయిందన్నారు. పేరుకే పాత మండలం అయినా గత ప్రభు త్వంలో నాయకులు కేవలం ఓట్ల కోసం వాడుకున్నారు. తప్ప అభివృద్ధి చేయాలని అలోచించిన పాపాన పోలేదని, చివరికి బస్సు సౌకర్యం కూడా లేకపోవడం చూస్తుంటే అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పెద్దమందడి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని మరియు ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించి, బస్సులను రెగ్యులరుగా నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు రాచాల దృష్టికి తీసుకురాగా...రైతాంగానికి సాగు నీరు అందించాలని ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నాడని, ఆ దిశగా ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారని ఆయన రైతులకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని,, బీసీ యువకుడిని పోలీసులు కొడితే ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింపజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లును పార్లమెంటులో పెట్టి ఆమోదించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్దకు వెళ్లి డిపో మేనేజరును కలిసి పెద్దమందడికి బస్సులు లేక ప్రయాణికులు ఎదుర్కొంటున్న అవస్థలపై మాట్లాడారు. స్పందించిన డిఎం పెద్దమందడి మండల కేంద్రానికి రేపటి నుండి బస్సు సౌకర్యం కల్పిస్తామని, అదేవిదంగా ఆర్టీసీ బస్టాండు లలో సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమం లో పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకట స్వామి సాగర్, బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, నాయ కులు వివి గౌడ్, గిరిజా సురేందర్, బత్తుల జితేందర్, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, దేవర శివ, రాఘవేందర్ గౌడ్, నాగరాజు యాదవ్,తిరుపతయ్య పాల్గొన్నారు.

# బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు**




**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
యువతను బెట్టింగ్‌కి ఆకర్షితులను చేస్తూ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, టీజీవిపి విద్యార్థి నాయకులు వనపర్తి జిల్లా ఎస్పి రావుల గిరిధర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా విద్యార్థుల నాయకులు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో జిల్లాలో యువత పెద్ద ఎత్తున ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగ్ కి ఆకర్షితమవుతున్నారు. ఈ బెట్టింగ్ కారణంగా యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. చదువును నిర్లక్ష్యం చేయడం అప్పుల్లో కూరుకుపోవడం కుటుంబాలపై భారం వేయడం వంటి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి . ఈ బెట్టింగ్ ప్రభావంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. కొంతమంది ముఠాలు యువతను ప్రోత్సహిస్తూ వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భారీగా లాభాలు పొందుతున్నట్లు సమాచారం. కాబట్టి ఈ బెట్టింగ్ను నియంత్రించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని మేము కోరుకుంటున్నాము. పోలీసు విభాగం ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బెట్టింగ్ నిర్వాహకులపై కఠిన చర్యలుటే యువతను రక్షించ వచ్చని అన్నారు. దయచేసి ఈ అంశంపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాము ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు దివాకర్ యాదవ్, మహేష్, అశోక్, చింటూ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్ , తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవీపి జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం అదరహో..





**-చిన్నారుల నృత్యాలతో హోరెత్తిన వార్షికోత్సవ సంబురం.**
**-హాజరైన టీజీ ఐడిసి ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీఈవో సోమశేఖర్ శర్మ.**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
స్మార్ట్ కిడ్జ్ పాఠశాల 13వ వార్షికోత్సవం శనివారం పాఠశాల మైదానంలో సంబురంగా జరిగింది. డిజిటల్ లైట్ల వెలుగులతో భారీ సెట్టింగ్‌తో ఏర్పాటు చేసిన పాఠశాల వార్షికోత్సవ వేదికపై స్వాగత నృత్యాలతో విద్యార్థులు అతిథులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో తొలుత రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు , జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ,ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్ష ఉపన్యాసంలో మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తో చదువుల్లో అగ్రభాగాన నిలుపుతూ సైన్స్ ఎక్స్పో, క్రీడా, సాంస్కృతిక, నేషనల్ ఒలంపియాడ్స్, మహనీయుల, పర్వదినాల నిర్వహణ తదితర అన్ని అంశాలలో అగ్రభాగాన నిలిచేలా నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో విద్యార్థులను ఉన్నతంగా అభివృద్ధి అయ్యేలా తీర్చిదిద్దడానికి పాఠశాల నిర్వహిస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థుల మనోభావాల ప్రకారం విద్యను అందించడం ద్వారా వారిలో చురుకుదనం పెరిగి ఉత్తమంగా రాణించగలుగుతారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మార్కుల కోసం కాకుండా జ్ఞాన సముపార్జన కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు నైపుణ్యాలను, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఆల్రౌండర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి, తల్లిదండ్రులకు గౌరవం పెంచే విధంగా ఎదగాలని కోరారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న కృషి అభినందనీయమని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు , పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభలో ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో, నేషనల్ ఒలంపియాడ్స్, వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతి ప్రధానం చేశారు. యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలను అతిథులు అందించారు. సభా అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద, గిరిజన, సాంప్రదాయ, సిని నృత్యాలు, లఘు నాటికలు అందరినీ ఉర్రూతలూగించాయి.పాఠశాల 13వ వార్షికోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు పర్యవేక్షించారు.



# పట్టణంలో వేగంగా ఎల్ఆర్ఎస్!

**– రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయంతో పట్టణ వాసులకు ఊరట**
**- రూ:85 లక్షలు సర్కారు ఖాతాకు జమ:టి.పి.ఓ.రాజు**
**- లబ్ధిదారులకు హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు**

**సత్తుపల్లి,ఆర్‌సి,తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా,సత్తుపల్లి పట్టణ పురపాలక సంఘం పరిధిలో ఎల్ఆర్ఎస్ పనులు వేగంగా జరుగుతున్నాయి. 2020 సంవత్సరంలో తమ ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ కోసం అప్పటి ప్రభుత్వం కల్పించిన స్కీంలో దరఖాస్తు చేసిన ఎల్.ఆర్.ఎస్. లబ్ధిదారులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు జిఓ ఏమ్ఎస్ సంఖ్య 28 ద్వారా ఫిబ్రవరి నెల 20 నుండి మార్చి 31 వరకు 25 శాతం తగ్గింపుతో ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు తిరిగి అవకాశాన్ని కల్పించారు.

**పట్టణ వాసులకు అట్టి నిర్ణయంతో ఊరట లభించింది.**
పట్టణ పురపాలక సంఘం పరిధిలో నాడు సుమారుగా 3600 మంది క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్నారని పట్టణ ప్లానింగ్ అధికారి కె.రాజు అన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు మున్సిపల్ అధికారులు,సిబ్బంది నాగరాజు ఆన్లైన్‌లో ఎలా చేయాలనే దానిపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికీ సుమారుగా సత్తుపల్లి పట్టణం నుండి ఎల్ఆర్ఎస్ ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారుగా 85 లక్షల రూపాయల సొమ్ము ఆన్లైన్ ద్వారా సిటిజెన్ ఆప్ ద్వారా లబ్ధిదారులు జమ చేశారని రాజు తెలిపారు.

# జల సంరక్షణే ప్రాణ సంరక్షణ



**- జిల్లా భూగర్భ శాఖ అధికారి దివ్య జ్యోతి**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
జల సంరక్షణే ప్రాణ సంరక్షణ అని జిల్లా భూగర్భ జలశాఖ అధికారిని దివ్య జ్యోతి అన్నారు. శనివారం పామిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రాణదారమని చెప్పారు. నీరు ఎక్కడ ఉంటే ఆహ్లాదం అక్కడ పరిమలిస్తుందని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోతున్న తరుణంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటిని తాగడంతో పాటు పంటల సాగుకు ఉపయోగిస్తామని అందుకు అనుగుణంగా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని తెలిపారు. గ్రామాలలో కుళాయిల దగ్గర నీరు వృధాగా పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మనం సంరక్షించే నీటి బొట్టు భావితరాలకు ఉపయో గపడుతుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఓ శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, కురుమయ్య, ఏఈఓ మధు, హెచ్ఎం కృష్ణవేణి, సువర్ణ ఆనంద్ డిఈఓ గౌస్, డిఈఈ, మహేశ్వరి వెంకటేష్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**- డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉత్తరయ్య**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య అన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార జిల్లా కార్యదర్శి వి రజని సూచనల మేరకు రైతులకు రైతు చట్టాలు రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ఉత్తరయ్య మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం1966 రూపొందించబడిందని తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎంఆర్పి ధర కంటే ఎక్కువ అమ్మిన నకిలీ ఉత్పత్తులను అందించిన కన్స్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఉచిత న్యాయ సేవల కొరకు జిల్లా కోర్టు పరిసరాలలో ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించాలని తెలియజేశారు.ఉచిత న్యాయ సలహాలు పొందడం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భీమయ్య రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు తెలుగు దిన పత్రిక

# అమెరికా ప్రవేశ పరీక్షలలో డా. నేహాశివాని ప్రతిభ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం నగరానికి చెందిన రాజావాసిరెడ్డి నేహాశివాని అమెరికాలోని ప్రతిష్టాత్మక వెస్ట్ వర్జీనియా విశ్వవిద్యాలయంలో ఎండి జనరల్ మెడిసిన్ విభాగంలో పీజీ సీటు సాధించారు. శనివారం విడుదల చేసిన ఫలితాలలో డా. శివాని ఈ ఘనత సాధించారు. ఖమ్మం విడివోస్ కాలనీ రెజొనేన్స్ స్కూల్లో పదవ తరగతి వరకు మరియు రెజొనేన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రభుత్వ సిద్దార్థ మెడికల్ కళాశాల నుండి 2023 సంవత్సరంలో ఏంబిబిఏస్ పూర్తిచేసింది. అమెరికాలో మెడిసిన్ పీజీ ప్రవేశ పరీక్షకు వివిధ దశలలో నిర్వ హించే మెడికల్ లైసెన్సింగ్ ప్రవేశ పరీక్షల లో మరియు ఇంటర్వ్యూలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి మొదటి ప్రయత్నంలోనే వెస్ట్ వర్జీనియా విశ్వవిద్యాలయంలో సీటు సాధించడం విశేషం.డాక్టర్ శివాని అమెరి కాలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఇంటర్న్ షిప్ చేసుకొని అపారమైన అనుభవాన్ని సాధించారు. అలాగే కార్డియాలజీ, పల్మనా లజీ విభాగాలలో అనేక పరిశోధనా ప్రాజెక్ట్ లు నిర్వహించి విద్యారంగంలో అంతర్జాతీ యంగా ప్రతిభను చాటుకున్నారు. ఖమ్మం లోని రెజొనేన్స్, సర్వజ్ఞ విద్యాసంస్థల డైరెక్ట ర్స్ నాగేంద్ర కుమార్, నీలిమ కుమార్తె నేహా శివాని ఇంతటి అద్భుత ప్రతిభను కనబరచడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ శివాని మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, సన్నిహితులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివాని తల్లిదండ్రులు మాట్లాడుతూ

మొదటి ప్రయ త్నంలోనే అత్యంత కఠినమైన యుఎస్ మెడికల్ లైసెన్సింగ్ పరీక్షల్లో విజయం సాధించి ఈ సీటు



సాధించడంతోపాటు నెలకు సుమారు 6,000 డాలర్స్‌కు పైగా స్టైఫండ్ పొందడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ వద్ద చదివిన వేలాది మంది మెడికల్ ఇంజనీరింగ్‌లలో ఉన్నత స్థానాలకు చేరారని ఈరోజు తమ అమ్మా యి ఈ విజయం సాధించడం తమకు గర్వకారణంగా ఉందని అన్నారు.





బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన

## అడిషనల్ డీసీపీ లా ఆర్డర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 97 పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్న పరీక్షలను పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బందోబస్తు పరిశీలించేందుకు శనివారం నగరంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఏస్ ఏస్ అమలులో వున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాపులు ఆయా సమయాలలో ముసివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించకుండా పోలీస్ పెట్రోలింగ్, పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ వుండాలని సూచించారు.

తప్పు చేసిన వారు ఎంతటి

## వారైన ఉపేక్షించేది లేదు.



**- అంతర్జాతీయ మానవ హక్కుల చేర్మెన్ రాంబాబు,హై కోర్ట్ న్యాయవాది అనిల్ కుమార్.**

**హసన్‌పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా హాసన్‌పర్తి మండలము ఎల్లాపూర్ గ్రామం గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ లోని కబ్జాకు గురి అయిన ప్రభుత్వ భూములు కాపాడాలని గత 5 సంవత్సరల కాలం నుండి గ్రామ ప్రజలు పోరాటం చేస్తున్నారు.సంబంధిత అధికారులకు పలు మార్లు పిర్యాదు చేసిన ఫలితం లేకపోవడం తో గ్రామ ప్రజలు మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయడంతో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు రాంబాబు వారి బృందం,హై కోర్ట్ న్యాయవాది అనిల్ వారి బృందం తో కలిసి కబ్జా కు గురి అయిన ప్రభుత్వ భూములను పర్యవేక్షించారు.ప్రభుత్వ భూములకు సంబందించిన అన్ని పత్రాలను రాంబాబుకు అందజేయగా హై కోర్ట్ న్యాయవాది సంబంధిత పత్రాలను పరిశీలించి తప్పు చేసిన వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని తప్పు చేసిన అధికారులు న్యాయస్థానం ముందు నిలబెడతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తప్పు చేసిన వారిని వదిలిపెట్టొదని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘానికి ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు.

## సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు





**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు..పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి,రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ. 1,000 జరిమానా విధించారమని తెలిపారు.ఇప్పటికే సుమారు 300 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రవి, సాగర్, పాల్గొన్నారు.

## సదరన్ క్యాంప్‌లో దివ్యాంగులకు అవసరమైన వసతుల కల్పన

**-నిర్ధారణ పరీక్షల తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరేట్**

**-సదరం క్యాంప్ ఏర్పాట్లపై జిల్లా ప్రధాన ఆసుపత్రి సందర్శించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

సదరం క్యాంప్ నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సదరం క్యాంప్‌ల కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రి వద్ద చేయవలసిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దివ్యాంగులకు అందించే యూ.డి.ఐ.డి. కార్డులు మన రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని, నూతనంగా యూడిఐడి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్ష కోసం సదరం స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని అన్నారు. దివ్యాంగులు నిర్ధారణ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో వికలాంగత్వం నిర్ధా రణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు సమయంలో దివ్యాంగులకు రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ కోసం ఏర్పాటు, త్రాగు నీరు, టాయిలెట్స్, ర్యాంప్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. నిర్ధారణ పరీక్షలు అనంతరం ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో వివరాలను, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా యూడిఐడి పోర్టల్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డా. రాంబాబు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ

**-ప్రజా సంఘాల సమావేశంలో బాగం**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల మండల, జిల్లా మహాసభలను సకాలం లో పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు, పట్టణ, నగర కార్యదర్శుల సంయుక్త సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. శింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లా డుతూ గ్రామ స్థాయి నుంచి ప్రజా సంఘాల నిర్మాణం చేపట్టాలన్నారు. ఏప్రిల్ చివరి నాటికి అన్ని ప్రజా సంఘాల మహాసభలను పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది సిపిఐ –శత వసంత ఉత్సవాలు జరుగుతు న్నాయని శత వసంత ఉత్సవ జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలోనే జరగనున్నందున పార్టీ మహాసభలను కూడా త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైతుల, వ్యవసాయ కార్మి కుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పాలకులు గ్రామీణ ప్రాంత సమస్యలపై దృష్టి సారించడం లేదన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని హేమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. యువజన విద్యార్థులు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. డిసెంబర్ 26న జరిగే శత వసంత ఉత్సవ ముగింపు సభకు జిల్లా నుంచి రెండు వేల మంది జనసేవాదళ్ కార్యకర్తలను తయారు చేయాలని ఈలోపు జిల్లా వ్యాప్తంగా శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయాలని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారుల

## భరతం పట్టాలి

**- శాసనసభలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**



శాసనసభలో శనివారం భూ కబ్జాలపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడారు. పెబ్బేరు సంత, వనపర్తిలో దేవాలయ భూములు, అల్లంపూర్ మానవపాడులో కృష్ణానదిని కబ్జా చేసిన కబ్జాదారుల భరతం పట్టేందుకు హైడ్రాను వనపర్తి వైపు పంపించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి శనివారం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. మార్చ్ నెల కావడంతో ప్రభుత్వ ఉద్యో గస్తులకు ఉండే ఇన్కమ్ టాక్స్ ఇబ్బందులను దృష్టిలో ఉంచు కొని ఎల్ఆర్ఎస్ చెల్లింపులను ఏప్రిల్ నెల వరకు పొడిగించాలని కోరారు. హైదరాబాద్ మహా నగరంలో ఇచ్చినటువంటి ఓటిఎస్ పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలు అన్ని మున్సిపాలి టీలకు కూడా వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నీటిపారుదలకు సంబంధించి డి 8, డి 5, బుద్ధారం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాలలో చివరి ఆయకట్టు వరకు నీరు చేరడం లేదని దీనిని దృష్టిలో ఉంచుకొని కాలువలలో పేరుకుపోయిన సిల్టును తొలగించాలని ఆయన కోరారు. పెబ్బేరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా మారుస్తూ మరికొన్ని కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం లో బైపాస్ రోడ్డుకు, ఖాన్ చెరువు కెనాల్ నిర్మాణాలకు సంబంధించి అటవీశాఖ అనుమతుల సమస్య ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. జేఎన్టీయూ యూనివర్సిటీతో పాటు నియోజకవర్గంలోని పలు ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ వసతి గృహాలు కళాశాలలు అద్దె భవనాలలో ఉన్నాయని వాటికి సొంత భవనాలను ఏర్పాటు చేయాలన్నారు.

నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో

## మంత్రి పొంగులేటి పర్యటన



**- గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ల ప్రాంతాల్లో బీటీ రోడ్లకు శంకుస్థాపన**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 23వ తేదీన ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10.30గంటలకు గుర్రాలపాడు, 11.00 గంటలకు వెంకటగిరి, 11.30గంటలకు గుదిమళ్ల ప్రాంతాల్లో జరిగే బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో

## తెలంగాణ ప్రభుత్వం పట్ల హర్షం



**-బీసీ రిజర్వేషన్ 42 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చాలి**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించినందుకు కేంద్ర గ్రంధాలయంలో మిఠాయిలు పంపిణీ చేసి పూలే ప్రాంగణంలో టపాసులు కాల్చారు . ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్ మాట్లాడుతూ ఇక బీసీ ఉద్యమానికి వజ్రాయుధం దొరికినట్లేనని దీనితో మన పోరాటాన్ని ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు . కేంద్ర ప్రభుత్వం ఆమోదం ముద్రవేసి రాజ్యాంగ 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ లంతా ఒక తాటి మీదకు వచ్చి ఐకంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేకూరి చైతన్య , జి.నరేందర్ , తీగల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించాలి

**- ఖిల్లా గణపురం ఎంపీడీవోకు వినతి పత్రం**

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

ఉపాధి హామీ పథకంలో సీనియర్ మెట్లుగా పనిచేస్తున్న వారిని సీనియారిటీ ప్రకారం ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించాలని శనివారం ఖిల్లా గణపురం మండల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ మెట్లు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుండి పెద్ద గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో ఉపాధి కూలీలు సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. సీనియర్ మెట్లుగా పనిచేస్తున్న వారికి ఫీల్డ్ అసిస్టెంట్‌గా అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమయ్య, నరసింహ, సంగీత పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ హబ్..

**-యువతకు శిక్షణతో పాటు ఉపాధి అందించేలా కృషి**

**-స్కిల్ హబ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలోని యువత నైపుణ్యతను పెంచేందుకు స్కిల్ హబ్ ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రేవతి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ స్కిల్ హబ్ లో అందించాల్సిన శిక్షణకు విద్యార్థులు, యువత ఎంపిక, మార్గదర్శకాలను నిర్దేశించడం కోసం కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ తర్వాత ఆసక్తి చూపే పిల్లలకు ఆంగ్లంలో మాట్లాడటం, కోడింగ్ లో బేసిక్స్ నేర్పించేందుకు వీలుగా స్కిల్ హబ్ లో కోడింగ్ ల్యాబ్, ఇంగ్లీష్ లెర్నింగ్ యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు. క్లాస్ 4 ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికుల పిల్లలకు ఉచితంగా కోర్సులు శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై 6 నుంచి 8 వేల వరకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. కోర్సులలో శిక్షణ అందించడంతో పాటు సంబంధిత యువతకు ఉపాధి లభించేలా కూడా మన వంతు సహాయం అందిస్తామని అన్నారు. స్కిల్ హబ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకొనే విధంగా చూడాలని అన్నారు. స్కిల్ హబ్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా అందించగలిగితే విద్యార్థులకు మరింతగా ఉపయోగ పడుతుందని, ఆ దిశగా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. సమ్మర్ హాలీడేస్ సందర్భంగా పిల్లలకు కూడా శిక్షణ అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. కోడింగ్, ట్యాలీ, పైథాన్, మైక్రోసాఫ్ట్ , ఆంగ్ల భాష, కమ్యూనికేషన్ స్కిల్స్ లలో శిక్షణ అందిస్తూ విద్యార్థులకు సర్టిఫికేషన్ అందే దిశగా కోర్సుల రూపకల్పన జరగాలని అన్నారు. స్కిల్ సబ్ లో మంచి నైపుణ్యం గల సిబ్బందిని నియమించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హక్కుల కోసం ఉద్యమ పొలికేక

మొదటిపేజీ తరువాయి

జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేయాలి. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు.. ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగింది. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్ కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.

# కర్ణాటకలో లైంగిక విద్య..!

**వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు..**

**బెంగళూరు, తెలంగాణ ముచ్చట్లు**

పాఠశాల స్థాయి విద్యకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు లైంగిక విద్యను ప్రవేశపెట్టనుంది. కౌమారదశలో ఉన్న విద్యార్థులకు శారీరక భావోద్వేగ ,హార్మోన్ల మార్పులు గురించి కనీస పరిజ్ఞానం ఉండాల్సిన అవసరముందని ప్రభుత్వం స్పష్టంచేసింది. దీంతో పాఠశాలల్లో లైంగిక విద్యను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రంగా కర్ణాటక రాష్ట్రం నిలిచింది. వీటితోపాటు సైబర్ పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పాఠశాల విద్యలో 8వ తరగతి నుంచి 12వ తరగతుల విద్యార్థులకు లైంగిక విద్యను వచ్చే విద్యాసంవత్సరం నుంచి బోధించనున్నట్లు కర్ణాటక విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. విద్యార్థుల్లో కౌమార దశలో చోటుచేసుకునే శారీరక, భావోద్వేగ, హార్మోన్ల మార్పుల గురించి అవసరమైన జ్ఞానాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వైద్య నిపుణుల ద్వారా వారానికి రెండుసార్లు లైంగిక విద్య తరగతులు నిర్వహించనున్నాట్లు మంత్రి చెప్పారు. ఏడాదికి రెండుసార్లు విద్యార్థులు ఆరోగ్యం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది విద్యార్థులకు పరిశుభ్రత, అంటు వ్యాధులు, డ్రగ్స్ వినియోగం, ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తారని చెప్పారు. లైంగిక విద్యతో పాటు.. డిజిటల్ ఎడిక్షన్, ప్రీమెచ్యూర్ సెక్సువల్ యాక్టివిటీ, టీనేజ్ ప్రెగ్నెన్సీ వంటి సమస్యలపై ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు నైతిక విద్య సబ్జెక్టును తప్పనిసరి చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వారానికి రెండుసార్లు సెషన్‌లు నిర్వహించే అవకాశం ఉంది. ఈ పాఠ్యాంశాలు సమగ్రత, నిజాయితీ,సహనం వంటి విలువలను విద్యార్థుల్లో అలవర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు

# కర్ణాటకను కుదిపేస్తున్న హనీ ట్రాప్

**బెంగళూరు, తెలంగాణ ముచ్చట్లు :**

కర్ణాటక సహకార శాఖ మంత్రి కె.ఎన్. రాజన్న అసెంబ్లీలో రాజకీయ నేతలపై హనీ ట్రాప్ జరిగిందని ఆరోపించారు. 48 మంది రాజకీయ నాయకులు హనీ ట్రాప్ లో పడ్డారన్నారు. వీరిలో రాష్ట్ర నాయకులతో పాటు కేంద్ర స్థాయి నాయకులు కూడా ఉన్నారని చెప్పారు. స్వయంగా మంత్రి అసెంబ్లీలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో రాజకీయవర్గాల్లో కలకలం రేగింది. విచారణ చేయించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు సీడీలను చూపించి హనీ ట్రాప్ వీడియోలు అని ఆరోపించారు. అయితే రోజుల్లో సీడీలు, సీడీ ప్లేయర్లు లేవు కాబట్టి .. వాటిని వినియోగిచేవారు దాదాపుగా లేరు కాబట్టి అవన్నీ ఉత్తవేనని భావిస్తున్నారు. సహకార మంత్రి రాజన్న చేసిన ఆరోపణలపై హోం మంత్రి జి. పరమేశ్వర్ స్పందించారు. తోటి మంత్రి చేశారు కాబట్టి ఆధారాలను తీసుకుని దర్యాప్తు చేయిస్తామని ప్రకటించారు. అవసరమైతే ఉన్నత స్థాయి దర్యాప్తును ఆదేశిస్తామని ప్రకటించారు. కానీ ఇంకా విధి విధానాలు ప్రకటించలేదు. హనీ ట్రాప్ రాజకీయాలు కర్ణాటకలో కొత్తేమీ కాదు. పరువులు రాజకీయ నేతలు గతంలో హనీ ట్రాప్‌లో ఇరుక్కున్నారు. 2019లో బెంగళూరు పోలీసులు ఒక హనీ ట్రాప్ గ్యాంగ్‌ను అరెస్టు చేశారు. ఈ గ్యాంగ్ రాజకీయ నాయకులు మరియు వ్యాపారవేత్తలను లక్ష్యంగా చేసుకుని, వారి వ్యక్తిగత క్షణాల వీడియోలను రికార్డ్ చేసి బ్లాక్‌మెయిల్ చేసిందని పోలీసులు ప్రకటించారు. అయితే సహకార మంత్రి రాజన్న రాజకీయ ఉద్దేశాలతో హనీ ట్రాప్ ఆరోపణలు చేశారన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత పోరు ఈ ఆరోపణలకు కారణం అని భావిస్తున్నారు. బీజేపీ నాయకుడు బసనగౌడ పాటిల్ ఈ హనీ ట్రాప్ ఆరోపమలు.. ఓ కాంగ్రెస్ సీనియర్ సీఎం పదవి కోసం చేస్తున్న రాజకీయం అని ఆరోపించారు. హనీ ట్రాప్ ఆరోపణలపై సీఎం సిద్దరామయ్య స్పందించారు. హనీ ట్రాప్ కు ఎవరైనా పాల్పడి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కానీ స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.

# భద్రాచల రామయ్య తలంబ్రాలకు స్పందన అదుర్స్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



ఏప్రిల్ ఆరో తారీఖున భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగబోయే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి సంబంధించిన ముత్యాల తలంబ్రాలను ఇంటి వద్దకే చేరవేయాలని ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో) నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈనెల 15న టీ.జీ.ఎస్. ఆర్టీసి గౌరవ మేనేజింగ్ డైరెక్టర్ చేతులమీదుగా ప్రారంభించిన సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ తాళంబ్రాల బుకింగ్‌ను 151 రూపాయల చెల్లింపుతో రెండు ముత్యాలతో కూడిన తలంబ్రాలను బుక్ చేసుకొనుటకు అన్ని ప్రధాన బస్టాండ్లలో బుకింగ్స్ ప్రారంభించగా గడిచిన వారం రోజుల్లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపు 3,000 మంది బుక్ చేసుకున్నారు. ప్రజల నుంచి విశేష లభిస్తుందని ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల కార్గో మేనేజర్ వి. రామారావు తెలిపారు. రెండు ముత్యాలతో కూడిన కళ్యాణ తలంబ్రాలను కేవలం 151 రూపాయలకి ఇంటి వద్దకే చేరుస్తామని కావున ప్రజలంతా ఇంటి అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి





**-తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

59, 60 డివిజన్‌లో మెయిన్ రోడ్డు పెండింగ్ పడ్డ వర్క్ ని అతి త్వరలో కంప్లీట్ చేయాలనీ మంత్రి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, అ రోడ్డు కాంట్రాక్టర్, ఏఈ,డిఈతో మాట్లాడి వర్క త్వరగా కంప్లీట్ చేయాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలేరు నియోజకవర్గం యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె ఇబ్రహీం, డివిజన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ నిరంజన్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గుడవర్తి సురేష్, ఎస్.కె సైదులు, ఎస్.కె వసీమ్ అక్రమ్, అరెంపుల సురేష్, బంక వెంకన్న, అంజి 60వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛెన్నైలో బీఆర్ఎస్, కాంగ్రెస్ చెట్టాపట్టాల్ ?

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు**

సీఎం రేవంత్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య ఏ అంశంలోనూ ఏకాభిప్రయం ఉండదని అనుకుంటారు. కానీ.. దక్షిణాదికి అన్యాయం విషయంలో ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం వచ్చింది. స్టాలిన్ నేతృత్వంలో పోరాడేందుకు వారు సిద్ధమయ్యారు. శనివారం చెన్నైలో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాలకు చెందిన కీలక పార్టీల నేతల సమావేశానికి రేవంత్ తో పాటు కేటీఆర్ కూడా హాజరయ్యారుభారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం చెన్నైకి వెళ్లింది. డీలిమిటేషన్ విధానంపై చర్చించేందుకు చెన్నైలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రస్తుత డీలిమిటేషన్ విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న , భవిష్యత్తులో జరగబోయే నష్టాలను ఎండగడుతూ, ఈ అన్యాయాన్ని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేటీఆర్ ప్రసంగించారు. కేటీఆర్ నాయకత్వంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కూడిన బృందం ఈ సమావేశంలో పాల్గొంది. ప్రస్తుత డీలిమిటేషన్ విధానం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని బలహీనపరుస్తుందని, దీని వల్ల దేశ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న ఈ రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆది నుంచి ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్, తన పార్టీ విధానాన్ని సమావేశంలో వివరించింది. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, దాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ, ఈ అంశంలో అందరికన్నా ముందుండి పోరాడుతున్న పార్టీ భారత రాష్ట్ర సమితి అని కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, దేశ ప్రగతికి బాటలు వేసిన ఈ రాష్ట్రాల ప్రజల భవిష్యత్తు కోసం కలిసి నిలబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశం దక్షిణాది రాష్ట్రాల ఐక్యతను బలోపేతం చేసి, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న డీలిమిటేషన్ విధానంపై బలమైన వ్యతిరేకతను కేంద్రానికి చాటనుందని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. మరో వైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ హాజరయ్యారు. కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం శివకుమార్ హాజరు కాగా... తెలంగాణ సీఎం కూడా హాజరవ్వాలని శుక్రవారమే నిర్ణయించుకున్నారు.. స్టాలిన్ ఇండియా కూటమిలో కీలక నేత. ఆయన నిర్వహించే సమావేశానికి స్థాయి తగ్గకుండా వెళ్లాలని హైకమాండ్ సూచించడంతో రేవంత్ కూడా వెళ్లారు.

ముందుగా పీసీసీ చీఫ్ ను పంపాలనుకున్నారు. ఇప్పుడు ఇద్దరూ చెన్నైకి చేరుకున్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కాంగ్రెస్ పై పోరాడుతోంది. మరో వైపు ఆ పార్టీ తో కలిసి బీజేపీపై పోరాడేందుకు సిద్ధమవుతోంది. ఇది తెలంగాణలో కొన్ని రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ బీజేపీని .. బీఆర్ఎస్ పల్లెత్తు మాట అనడం లేదు. ఇప్పుడు కాంగ్రెస్ తోనూ కలిసి పని చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీన్ని బీఆర్ఎస్ ఎలా తన రాజకీయ విధానాలకుఅనుగుణంగా మార్చుకుంటారన్నది ఆసక్తికరం.

# ఎంపీలు నో అంటుంటే... ఎమ్మెల్యేలు ఎస్..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన బీసీ రిజర్వేషన్ బిల్లు.. తెలంగాణ బీజేపీలో రచ్చకు దారి తీసింది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రం అనుమతివ్వాలని కోరుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టింది రేవంత్ ప్రభుత్వం. బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీసీ బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ తరఫున ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ మాట్లాడుతూ అనేక అంశాలను ప్రస్తావించారు. ముందు నుంచి రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్న కులగణనపై విమర్శలు చేస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వం ఇక్కడి ఎమ్మెల్యేల తీరుతో సమాధానం చెప్పుకునే పరిస్థితి వచ్చిందట. ఆయన ప్రస్తావించిన మాటలు పార్టీలో సెగలు పుట్టిస్తున్నాయి. పార్టీ లైన్‌కు క్వైట్ అపోజిట్‌గా.. అసెంబ్లీలో పాయల్ శంకర్ కామెంట్స్ చేశారని అంటున్నాయి పార్టీ శ్రేణులు. ముఖ్యంగా మేమెంతో మాకంతే అనే కాంగ్రెస్ నినాదాన్ని ఆయన ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నిస్తున్నారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలే కాదు శాసనసభలో కూడా బీసీ రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు పాయల్ శంకర్. ఈ కామెంట్స్ బీజేపీలో ఎమ్మెల్యేలు వర్సెస్ ఎంపీలుగా అన్నట్లుగా మారాయట. బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ వ్యతిరేకిస్తుందని కాంగ్రెస్ అనుకుంది. కాంగ్రెస్ అలా అనుకోవడానికి కారణం ముస్లింలను బీసీల్లో కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడమే. బీసీలతో కలిపి ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బీజేపీ ముందు నుంచి వ్యతిరేకిస్తుంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ ఇదే అంశాన్ని అమిత్ షా పదే పదే ప్రస్తావించారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించి ఆ రిజర్వేషన్లను బీసీలకు ఇస్తామని ప్రకటించారు. కానీ అందుకు భిన్నంగా అసెంబ్లీలో ముస్లింలతో కలిపి ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మద్దతు తెలపడం ఇప్పుడు పార్టీలో అంతర్గత చర్చకు దారితీసింది. ఎమ్మెల్యేలు బీసీ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడిన మాటలను బీజేపీ ఎంపీలు వ్యతిరేకిస్తున్నారట. పార్టీ లైన్‌లో ఉన్నవారు ఎవరైనా ముస్లింలతో కలిపి బీసీ రిజర్వేషన్లు ఉన్న బిల్లును వ్యతిరేకిస్తారని.. అలాంటి బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు ఎలా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని అంటున్నారట. బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వేదికగా మాట్లాడిన ప్రతి మాట జాతీయ నాయకత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ఉందంటున్నారట. తమ పార్టీని ఇరకాటంలో పెట్టడంలో సీఎం రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారని బీజేపీ నేతలు గుసగుసలు పెట్టుకుంటున్నారట. బీసీలకు రిజర్వేషన్లు అంటూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేల మద్దతు తీసుకోవడంతో బీజేపీ జాతీయ నాయకత్వం ఇరకాటంలో పడ్డట్టు అయిందట. 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లు చేర్చేందుకు కేంద్రం దగ్గరకు సీఎం రేవంత్ రెడ్డి డెలిగేషన్ తీసుకెళ్తే బీజేపీ నేతలు వెళ్ళాలా లేదా అన్న దానిపై చర్చ నడుస్తోంది. బీజేపీలో ఉన్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ముస్లింలతో కూడిన రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పైగా పార్టీ లైన్‌కు విరుద్ధంగా ముస్లింతో కూడిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఎమ్మెల్యేలు మద్దతు ఎలా ఇస్తారంటూ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారట. ఇప్పుడు బీజేపీ ఎమ్మెల్యేలు చేసిన పనికి జాతీయ నాయకత్వం తలలు పట్టుకునే పరిస్థితి వస్తుందని ఎంపీలు టెన్షన్ పడుతున్నారట. ముందు నుంచి రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్న కులగణనపై విమర్శలు చేస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వం ఇక్కడి ఎమ్మెల్యేల తీరుతో సమాధానం చెప్పుకునే పరిస్థితి వచ్చిందట. బీసీ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపే విధంగా చేయడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ కావడంతో బీజేపీ ఇరకాటంలో పడింది. ఇదే ఇప్పుడు తెలంగాణ బీజేపీలో ఎంపీలు వర్సెస్ ఎమ్మెల్యేలు అన్నట్లుగా మార్చిందట. ఈ ఇష్యూ ఎటు వైపు టర్న్ తీసుకుంటుందో.. బీజేపీ జాతీయ నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి మరి.

# రోడ్డు ప్రమాదంలో పోలీసు అధికారి దుర్మరణం

**హయత్ నగర్, తెలంగాణ ముచ్చట్లు :**

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం కాలనీ జాతీయ రహదారి పై రోడ్ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన లో ఆడిషన్ ఎస్పీ టి ఎమ్ నందీశ్వర బాబ్జీ అక్కడికక్కడే మరణించారు. శనివారం ఉదయం 4.30 గంటలకి వాకింగ్ వెళ్ళడానికి జాతీయ రహదారి దాటుతుండగా మొదటగా ఒక బస్ డీ కొట్టడం తో కిందపడ్డారు. వెనకాల వస్తున్న నూజివీడు డిపోకు చెందిన బస్ డి కొట్టడం తో అయన అక్కడిక్కడే మృతి చెందారు. గత మూడు రోజుల క్రితం బాబ్జీ కి ఏసీపీ నుండి ఆడిషన్ ఎస్పీ గా ప్రమోషన్ వచ్చింది,ప్రస్తుతం రాచకొండ కమిషనరేట్ లో కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఇంకో మూడు రోజుల్లో డిజిపి ఆఫీస్ లో రిపోర్ట్ చెయ్యాల్సి ఉండగా ఇంతలోనే ప్రమాదం చోటుచేసుకుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# హైటెక్ సిటీలో హైలెవల్ అద్దెలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా మార్పు చెందుతోంది. ప్రపంచంలోని నలుమూలల నుంచి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్ నగరానికి వస్తున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఉద్యోగులు నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారు. విదేశీయులు కూడా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యోగాలు చేస్తుండటం గమనార్హం. అందులోనూ ఐటీ రంగం రోజు రోజుకు అమాంతంగా పెరిగిపోతుండటంతో.. నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సాధారణంగా దేశంలోని మెట్రో సిటీస్‌తో పోల్చితే.. హైదరాబాద్‌లో కాస్ట్ ఆఫ్ లివింగ్ కాస్త తక్కువే అని గతంలో చెప్పేవాళ్లు. కానీ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో హైదరాబాద్‌లో లివింగ్ కూడా చాలా కాస్ట్లీగా మారిందనిపిస్తోంది.ఐటీ రంగం పుణ్యమా అని నగరంలోని కొన్ని ప్రాంతాలు యమా కాస్ట్లీగా మారాయి. సామాన్యుడికి ఊహలో కూడా అందనంత.. కనీసం ఊహించనంత ఖరీదుగా ఇండ్ల ధరలు ఉన్నాయి. ఇండ్లు కొనటం అంటుంచితే..

కనీసం రెంట్‌కి ఉండాలన్న లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి. ఎందుకంటే.. ఆయా ప్రాంతాల్లో ఇండ్ల అద్దెనే రూ.4 నుంచి 5 లక్షలుంటుంది. ఇక విల్లాల అద్దెలైతే.. రూ.5 లక్షల పైమాటే. మరి హైదరాబాద్ నగరంలోని ఏఏ ప్రాంతాల్లో ఖరీదైన అద్దెలున్నాయో ఓ లుక్కేద్దాం పదండి..!హైదరాబాద్ నగరంలోని ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, హైటెక్ సిటీ ప్రాంతాల్లోని లగ్జరీ అపార్ట్‌మెంట్లు అత్యంత ఖరీదైన అద్దెలు వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మరి ఈ ప్రాంతాల్లోని అత్యంత ఖరీదైన కొన్ని అపార్ట్ మెంట్ల వివరాలు చూద్దాం..

**1. జయభేరి ది పీక్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్**

అద్దె: రూ.4- 4.5 లక్షలు/నెలకు

నర్సింగిలో ఉన్న ఈ ప్రాజెక్ట్ అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించబడింది. క్లబ్ హౌస్, ల్యాండ్‌స్కేప్డ్ గార్డెన్స్, రూఫ్‌టాప్ స్విమ్మింగ్ పూల్ లాంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.

**2. ఫార్చ్యూన్ సోంటాలియా స్కై విల్లాస్, కోకాపేట**

అద్దె: రూ.3.5-4.5 లక్షలు/నెలకు 6,333-7,333 చదరపు అడుగుల 4ఃఊఐ స్కై విల్లాలు అందుబాటులో ఉన్నాయి. గండిపేట్ చెరువు అందాలను ఆస్వాదించేందుకు ఇది బెస్ట్ ప్రాపర్టీ.

**3. మై హోం భూజా, హైటెక్ సిటీ**

అద్దె: గరిష్ఠంగా రూ. 3.2 లక్షలు/నెల

హైటెక్ సిటీలోని ఈ అపార్ట్‌మెంట్ 3, 4, 5ఃఊఐ అపార్ట్‌మెంట్లతో లగ్జరీ లివింగ్ అనుభూతిని అందిస్తుంది. స్కై లాంజ్, స్విమ్మింగ్ పూల్, స్పా లాంటి ఫీచర్లు ఉన్నాయి.



ఇక.. అపార్ట్‌మెంట్ల సంగతి అంటుంచితే.. లగ్జరీ విల్లాల అద్దెలు వింటేనే షాక్ కొడుతుంది. మరి లగ్జరీ విల్లాల అద్దెలు ఎలా ఉన్నాయో చూద్దాం..

**1. జయభేరి టెంపుల్ ట్రీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్**

అద్దె: రూ.5-5.8 లక్షలు/నెలు

లగ్జరీ విల్లాలు, ఆధునిక డిజైన్, ఆకర్షణీయమైన గ్రీన్ ల్యాండ్‌స్కేప్‌తో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకమైంది.

2. ఆదిత్య కాసా గ్రాండ్, గండిపేట

అద్దె: రూ.4.5 లక్షల పైమాటే

4, 5ఃఊఐ విల్లాలు, స్పేషియస్ ఇంటీరియర్స్, ప్రీమియం సౌకర్యాలతో టాప్ లగ్జరీ విల్లాల్లో ఇదీ ఒకటి.

**3. మై హోం అంకుర్, తెల్లాపూర్**

అద్దె: రూ.3.5-4.5 లక్షలు/నెలకు

తెల్లాపూర్‌లో 4ఃఊఐ విల్లాలు, ఆధునిక సౌకర్యాలు, హై-ఎండ్ లివింగ్ అనుభూతితో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ ఇది.కేవలం ఇవే కాకుండా.. నగరంలోని ఆయా ప్రాంతాల్లో వెలిసిన ఆకాశాన్ని తాకే టవర్లలో ఇల్లు కొనటమే కాదు అద్దెకు ఉండటం కూడా చాలా ఖరీదుగా మారింది. లక్షల్లోనే అద్దె చెల్లించాల్సిన పరిస్థితి ఉంది.

## బీజేపీ వైపు యాంటి కాంగ్రెస్ ఓటింగ్..?

మొదటిపేజీ తరువాయి

ప్రస్తావించినా గులాబీ బాస్ మౌనం దాల్చినట్లు సమాచారం. ఇప్పటికైనా పార్టీ అధినేతగా క్యాడర్ కు బీజేపీ విషయంలో అనుసరించాల్సిన వ్యూహం బహిర్గతం చేయకపోతే రానున్న రోజుల్లో రాజకీయ ఇబ్బందులు తప్పవని ముఖ్యనేతలు సైతం అభిప్రాయపడుతున్నారుబీజేపీని దూకుడుగా ఎదుర్కోకపోతే మూడో స్థానంలో నిలవాల్సిన పరిస్థితి కారు పార్టీకి ఏర్పడుతుందని చెబుతున్నారు. అయితే ఏప్రిల్ 27 పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగలలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ ద్వారా అయినా పార్టీకి టార్గెట్ పార్టీ ఏంటి, మళ్లీ అధికారంలోకి రావాలంటే ఎలాంటి వ్యూహంతో సాగాలన్న స్పష్టత గులాబీ బాస్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇలాగే బీజేపీ విషయంలో మౌనం పాటిస్తే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఆపార్టీకి అడ్డుకట్ట వేయడం కష్టమని ఇది రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుందని, ఆ తర్వాత గులాబీ పార్టీ నుండి కమలం పార్టీకి నేతలు వలస వెళ్లే అవకాశం లేకపోలేదని విశ్లేషిస్తున్నారు.

## బెట్టింగ్ యాప్స్ తాట తీస్తున్న పోలీసులు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్, బెట్టింగ్ గేమ్ లపై పోలీసులు ఫోకస్ చేశారు. టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సూచనలతో ఏపీ, తెలంగాణ పోలీసులు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారణకు నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం అప్రమత్తమైంది. మెట్రో రైలు లోపల, మెట్రో రైలు కోచ్ లపై ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలను తొలగించాలని నిర్ణయం తీసుకుంది.హైదరాబాద్ మెట్రో రైలు కోచ్‌లు, రైలు లోపల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లపై ప్రకటనలు ఉన్నాయని ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవయ్యాయి. దీనిపై ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ అప్రమత్తమైంది. మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్ ప్రకటనలు, బెట్టింగ్ గేమ్ ప్రకటనలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని మెట్రో రైలు ఎండీ ఎన్వీస్ రెడ్డి తెలిపారు. తక్షణమే మెట్రో స్టేషన్లలో, మెట్రో రైలు కోచ్‌లపై, రైలు లోపల ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలు తొలగించాలని యాడ్ ఏజెన్సీలను, ఎల్ అండ్ టీ సిబ్బందిని ఆదేశించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ షికా గోయల్ ఆన్‌లైన్ బెట్టింగ్ పై స్పందించారు. తెలంగాణలో బెటింగ్ యాప్స్‌పై 2017 నుంచి బ్యాన్ ఉందని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడడం ఇల్లీగల్ అని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు ఉంటాయన్నారు. తాము ఆన్‌లైన్ నుంచి ఇప్పటివరకు 108 బెట్టింగ్ యాప్స్ తొలగించినట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 800 వరకు కేసులు నమోదయ్యాయని షికా గోయాల్ వెల్లడించారు.యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్‌లలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావ్ హెచ్చరించారు.నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని తెలిపారు. ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్‌లో గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని సంస్థల్లో డబ్బు పెట్టుబడి పెట్టి ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని హెచ్చరించారు. తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్‌లో పెట్టుబడులు పెట్టడం వల్ల మోసాలబారిన పడుతున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందని హెచ్చరించారు. యాప్ నిర్వాహకుల నుంచి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మారుతున్నారు. అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారు. విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయిన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో ఈ వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. వీటి కట్టడికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన,ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లు ఆయా యాప్ నిర్వాహకుల సూచనల మేరకే ఆపరేట్ చేస్తారని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

## సంచలనం సృష్టించిన మైనర్ బాలిక కిడ్నాప్ కేసు




**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

వరంగల్ నగరంలో సంచలనం సృష్టించిన మైనర్ బాలిక కిడ్నాప్ కేసును మిల్స్ కాలనీ పోలీసులు ఛేధించారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన వారిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి 11వ తేదీ వరంగల్‌లోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మైనర్ బాలిక మిస్సింగ్ అయిందని ఫిర్యాదు వచ్చింది. పోలీసులు తక్షణమే విచారణ ప్రారంభించారు. అయితే వారు ఆమెని ములుగు క్రాస్ రోడ్డు వద్ద గుర్తించారు. ఆమెని విచారించగా.. ఆమె చెప్పిన దారుణం అనుకున్నదానికి మించి ఉంది. బాధిత బాలిక చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. తనను కొంతమంది యువకులు కిడ్నాప్ చేసి గంజాయి తాగించి, అత్యాచారం చేశారని చెప్పింది.డీసీపీ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో.. వరంగల్ ఏసీపీ పర్యవేక్షణలో మూడు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలించి.. వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకి సంబంధించి ప్రధాన నిందితురాలు ములుగు జిల్లా దామెర మండలానికి చెందిన పడుపు వృత్తి చేసే మస్కులతను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఆమె దగ్గర మరో మైనర్ నిందితురాలిని కూడా అదుపులోకి తీసుకున్నారు. మైనర్ నిందితురాలి సాయంతో ఆమె బాలికను కిడ్నాప్ చేయించిందని పోలీసులు తెలిపారు.ఈ కిడ్నాప్‌లో మైనర్ బాలిక బాయ్ ఫ్రెండ్ అబ్దుల్ అఫ్నాన్ హస్తం కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అబ్దుల్ అఫ్నాన్ సాయంతోనే బాలికకు గంజాయి తాగించి.. తమ ట్రాప్‌లో పడేలా చేశాడని పోలీసులు తెలిపారు. గంజాయితో పాటు.. స్నేహితులతో కలిసి అత్యాచారం కూడా చేశారని మైనర్ బాలిక తెలిపింది. ఆ సమయంలో వీడియో కూడా రికార్డ్ చేసి నట్లు తెలిపింది. ఎవరికైనా చెబితే.. వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని బెదిరించినట్లు ఆమె పోలీ సులకు తెలిపింది. బాలిక ఫిర్యాదు మేరకు అబ్దుల్ అఫ్నాన్, అతడి స్నేహితులనుఅదుపులోకితీసుకున్నట్లుపోలీసులు వెల్లడించారు.

## బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

**ధర్మారం- తెలంగాణ ముచ్చట్లు :**

పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి రాజారాం పల్లి ఎస్సార్ గార్డెన్ వరకు నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ,ఎస్సీలకు ఎబిసిడి వర్గీకరణ బిల్లు ఆమోదింప చేసుకొని మొట్ట మొదటి సారిగా ధర్మపురి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వస్తున్న సందర్భంగా ఘన స్వాగతం తెలపడానికి నేడు ఆదివారం ఉదయం 10:గంటలకు ధర్మారం మండల కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్, బీసీ సంఘాలు ,ఎస్సీ సంఘాల అద్వర్యంలో పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి రాజారాం పల్లి ఎస్సార్ గార్డెన్ వరకు 500ల బైక్ లతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు .అనంతరం రాజారాం పల్లి ఎస్సార్ గార్డెన్‌లో సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ కృతజ్ఞత సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.బీసీ సంఘాలు, ఎస్సీ సంఘాలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో ఎఎంసి చైర్మన్ రూప్లానాయక్,వైస్ చెర్మెన్ ఆరిగే లింగయ్య,యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి,ఎఎంసి డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, ఉతెం రాజయ్య, కొత్త నర్సింహులు,పొలు దాసరి సంతోష్,అంజయ్య,వీర్ పాల్, మల్లేష్ పాల్గొన్నారు .




## త్వరలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ల (జీపీఓ) నియామకం!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో, ఎఖీం వ్యవస్థను పునరుద్ధించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా రెవెన్యూ గ్రామానికి అధికారిని నియమించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (ఉఖూ) పోస్టులు మంజూరు చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో 10,954 గ్రామ రెవెన్యూ అధికారుల పోస్టులు ఏర్పడ్డాయి. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్‌ఏల నుంచి మొదట ఆప్షన్స్ తీసుకుని, తరువాత నియామకాలు చేపట్టనున్నట్లు ఆర్థిక శాఖ తాజా ఉత్తర్వులలో పేర్కొంది. గత ఏడాది డిసెంబర్ 28 వరకు వీఆర్వోలు, వీఆర్‌ఏల పునరుద్ధరణకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణలో మొత్తం 10,954 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్‌ఏ, వీఆర్వోలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇతర శాఖల్లోకి బదిలీ చేసింది.

## ఎల్‌ఆర్‌ఎస్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

ప్రభుత్వం కల్పించిన ప్లాట్లు లేఔట్ల క్రమబద్ధీకరణ సువర్ణ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి సూచించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పురోగతి, నాన్ కమర్షియల్‌గా అనుమతి పొంది కమర్షియల్‌గా వినియోగిస్తున్న భవనాల గుర్తింపు, నాలాల విస్తరణ, ఎన్క్రోచ్మెంట్ల తొలగింపు తదిత రాంశాలపై పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్న ప్లాట్లు, నాన్ లే అవుట్ లకు ఈనెల 31 వరకు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25% రాయితీకి అవకాశం కల్పించిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాట్ల కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా ఈ నెల 31 తేదీలోగా ఎల్‌ఆర్‌ఎస్ చేసుకుంటే 25% రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఎల్లారీస్ కొరకు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్‌ఆర్‌ఎస్ రెగ్యులరైజేషన్ కొరకు సంబంధించి ఏదైనా సలహా కోసం జిడబ్ల్యు ఎంసి వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పది హెల్ప్ డెస్క్‌లలో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.కేవలం ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని మేయర్ కోరారు. అర్హులైన వారికి ఆర్పీల ద్వారా ప్రతిరోజు ఫోన్ ద్వారా గుర్తు చేస్తూ వారిలో అవగాహన కల్పించి ప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలన్నారు. క్రమబద్ధీకరించని ప్లాట్లల్లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని తెలిపారు. జిడబ్ల్యూఎంసీ పరిధిలో లక్ష ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రాగా 68 వేలు ఆమోదం పొంది, 3 వేల మంది ఫీజు కట్టారని, 1200 మందికి ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు ఇవ్వడం జరిగిందన్నారు. బల్దియా వ్యాప్తంగా గృహ వినియోగానికి అనుమతులు పొంది కమర్షియల్‌గా వియోగించుకుంటున్న భవనాలను నియమించిన బృందాల ఆధ్వర్యం లో గుర్తించి వాటి పన్నును రివైజ్ చేయాలని, ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని, మేయర్ ఈ సందర్భంగా అధికారులను కోరారు.వచ్చే వర్షాకాలంలో నగర ముంపు నివారణ నిమిత్తం చేపట్టే చర్యలలో భాగంగా హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నియమించిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ఏప్రిల్ 15వ తేదీ నుండి గ్రేటర్ వరంగల్ లోని ప్రధాన నాలాలను విస్తరణ చేయడంతో పాటు నాలాల కిరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బల్దియా సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, నశ్రీన్ బానో, ఇంచార్జి ఇర్షాద్, రజిత, టిపిఎస్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం

**మందమర్రి టౌన్,తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షు డు ఉదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఓవైపు రాష్ట్ర ప్రభు త్వం బీసీలకు విద్యా, ఉద్యోగ నియామకాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపగా ఆ తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్లో మాత్రం బీసీలకు జనాభా దామాషానా కేటా యింపులు చేయాల్సి ఉండగా కేవలం 11 వేల కోట్లు మాత్రమే కేటా యించి ఏ ప్రాతిపదికన బీసీలకు న్యాయం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లే బడ్జెట్లో కూడా 42 శాతం కేటాయింపులు చేయాల్సిందిగా వారు కోరారు. బీసీల పట్ల ప్రభు త్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే జనాభాకి అనుగుణంగా బడ్జెట్ కేటాయిం పులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్ర ప్రభు త్వం తరపున తీర్మానం చేసి కేంద్రానికి పంపించవలసిందిగా కోరారు.

## జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందజేత

**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**

మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ తల్లి జ్ఞాపకార్థం ఇటీవల పట్టణంలోని సిఎస్‌పి రోడ్‌లో హత్యకు గురై మరణిం చిన పాగిడి రాంబాయి కుటుంబ సభ్యులకు 25 కిలో ల బియ్యం, నిత్య వసర సరుకులను అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మందమర్రి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, పట్టణ కన్వీనర్ కోలేటి శివప్రసాద్, రామటెక్కి దుర్గారావు, జవాజి భాస్కర్, అక్కి పెల్లి జనార్ధన్ పాల్గొన్నారు.

## విద్యానిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**

మే 19, 2025లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదు వులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ, బి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికిగాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4సంవత్సరాల డిగ్రీ చదివిన/ చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,ప్రకటనలో తెలిపారు.

# హిందీ పరీక్షకు 99.87శాతం మంది విద్యార్థులు హాజరు

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**

జిల్లాలో నేడు జరిగిన 10వ తరగతీ హిందీ పరీక్షకు 99.87% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగా యని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ 1 పరీక్షా సెంటర్‌ను, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంట ర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంట ర్లను, జిల్లా విద్యా శాఖ అధికారి 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. హిందీ పరీక్షకు 7383 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7374 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందజేత



**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు**

మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ తల్లి జ్ఞాపకార్థం ఇటీవల పట్టణంలోని సిఎస్‌పి రోడ్‌లో హత్యకు గురై మరణించిన పాగిడి రాంబాయి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మందమర్రి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, పట్టణ కన్వీనర్ కోలేటి శివప్రసాద్, రామటెక్కి దుర్గారావు, జవాజి భాస్కర్, అక్కి పెల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డీ లిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

కేంద్రం ప్రతిపాదించిన పార్లమెంటరీ సీట్ల పునర్విభజనపై పోరాటానికి దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమౌతున్నాయి. తమిళనాడులోని అధికార డీఎంకే పార్టీ నిర్వహించిన రాష్ట్రాల తొలి జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నేడు జరిగింది. ఈ సమావేశంలో కనీసం ఐదు రాష్ట్రాల నుండి 14 మంది నాయకులు పాల్గొన్నారు. అధిక ఆర్థిక వృద్ధి రేటు, అధిక అక్షరాస్యత ఉన్న రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల పునర్విభజన వల్ల ఎదురయ్యే 'ముప్పు'పై వారు చర్చించారు. కేరళ, తెలంగాణ, పంజాబ్ ముఖ్యమంత్రులు పినరయి విజయన్, రేవంత్ రెడ్డి, భగవంత్ సింగ్ మాన్ ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులలో ఉన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడుతూ, లోక్‌సభ సీట్ల పునర్విభజన "డమోక్లెస్ కత్తి"లా వేలాడుతోందని, బిజెపి ప్రభుత్వం ఎటువంటి సంప్రదింపులు లేకుండా ఈ అంశంపై ముందుకు సాగుతోందని ఆరోపించారు. ఈ పోరాటం చట్టబద్ధంగా కూడా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పష్టం చేశారు.ఈ ఆకస్మిక చర్య రాజ్యాంగ సూత్రాలు లేదా ప్రజాస్వామ్య ఆవశ్యకతల ద్వారా కాదు, సంకుచిత రాజకీయ ప్రయోజనాల ద్వారానే జరిగింది అని ఆయన అన్నారు. జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్ చేస్తే ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాలకు తగ్గుతాయి. దక్షిణాదికి ఇలా సీట్లు తగ్గించడం, ఉత్తరాదికి పెంచడం బీజేపీకి అనుకూలంగా ఉంటుంది. ఎందుకంటే ఉత్తరాదిలో ఆ పార్టీకి ఎక్కువ ప్రభావం ఉంది. సమావేశంలో ప్రసంగించిన సీఎం స్టాలిన్, రాజకీయ చట్టపరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించ డానికి నిపుణుల ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్యానెల్‌ను 'న్యాయమైన డీలిమిటేషన్ కోసం జాయింట్ యాక్షన్ కమిటీ'గా నామకరణం చేయాలని ఆయన ప్రతిపాదించారు. రాజకీయ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడం ద్వారా చట్టపరమైన చర్యను ప్రారంభించడానికి ఆలోచనలను కోరారు. "మేము సరిహద్దుల పునర్విభజనకు వ్యతిరేకం కాదు, న్యాయమైన సరిహద్దుల పునర్విభజనకు మద్దతు ఇస్తున్నాము" అని ఆయన అన్నారు. "హక్కులను స్థాపించడానికి నిరంతర చర్య చాలా అవసరం" అని కూడా అన్నారు. జెఎసి గురించి ఆయన మాట్లాడుతూ, ప్రజలలో అవగాహన కల్పించడం, కేంద్రాన్ని కోరడం చాలా అవసరమని అన్నారు. స్టాలిన్ ఐక్య పోరాటం గెలవాలని అన్నారు. కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మాట్లాడుతూ, "ఏ పరిస్థితిలోనైనా, మన సీట్లను తగ్గించడానికి మనం అంగీకరించము" అని అన్నారు. దక్షిణ భారతదేశం ఎల్లప్పుడూ జనాభా లెక్కల నిబంధనలు, కుటుంబ నియంత్రణ విధానాలను సమర్థించిందని, దీనిని ప్రగతిశీల ప్రాంతంగా మారుస్తుందని ఆయన పేర్కొన్నారు. "ఆర్థికంగా, అక్షరాస్యత పరంగా, మేము స్థిరంగా ముందున్నాము. మేము ఎల్లప్పుడూ మా స్వంత ప్రయోజనాలను మాత్రమే కాకుండా జాతీయ ప్రయోజనాలను కూడా కాపాడుకున్నాము" అని ఆయన అన్నారు. కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలను డిఎంకే ఈ సమావేశం కోసం సంప్రదించింది.

# ఖమ్మం స్టేషన్ దిశ తిరిగినట్టే?

**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఖమ్మం రైల్వే స్టేషన్ కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా మెరుగుపడుతోంది. 19వ శతాబ్దంలో స్థాపించబడి.. హైదరాబాద్ – విజయవాడ రైలు మార్గం లో భాగంగా.. ఖమ్మం రైల్వే స్టేషన్ అనేక సంవత్సరాలుగా కీలకమైన మౌలిక సదుపాయాల కేంద్రంగా నిలిచింది. ఈ స్టేషన్.. దక్షిణ భారతదేశంలో ఉత్తర – దక్షిణ రైలు మార్గాల కలయికకు ఒక ముఖ్యమైన పాయింట్ గా మారింది. అలాగే.. ఈ ప్రాంతంలో గనుల రవాణా, ముఖ్యంగా సింగరేణి కాలరీల నుండి బొగ్గు రవాణా వంటి వాణిజ్య కార్యకలాపాలు ఈ స్టేషన్ ద్వారా జరుగుతుంటాయి.అయితే.. ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. ఖమ్మం రైల్వే స్టేషన్‌లో ఎన్నో మౌలిక సదుపాయాలు ఆవిష్కరించబడుతున్నాయి. రూ. 25.41 కోట్ల వ్యయంతో.. ఈ స్టేషన్‌లో ఏసీతో కూడిన వేచియుండు గదులు, మెరుగైన టాయిలెట్లు, 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు, ప్రయాణికుల సౌకర్యానికి కొత్త ఆధునిక సదుపాయాలను కలిపేలా పనిచేస్తున్నాయి.ప్రస్తుత పునరాభివృద్ధి పనులు ఇప్పటికే 45 శాతం వరకు పూర్తయినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కొత్త జనరల్ వెయిటింగ్ హాల్, రిటైరింగ్ గదులు, గోడల పనులు మొదలైన వాటి నిర్మాణాలు ప్రాముఖ్యత పొందాయి. వీటితో పాటు.. ప్లాట్ ఫారమ్ పై అదనపు కప్పు ఏర్పాటు.. సి.ఓ.పి నిర్మాణాలు, సౌకర్యాల పెంపుదల కూడా కొనసాగుతున్నాయి.

# దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి

**పెద్దపల్లి - తెలంగాణముచ్చట్లు :**

నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గు తుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుం డం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝూ అన్నారు.రామగుండం కమిష నరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచి ర్యాల జోన్‌లలో పని చేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారుల తో సీపీ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడు తూ..... నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధి తులకు న్యాయం జరిగే విధంగా మానవత్వంతో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థ లకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధం గా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసి క్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీస ర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసి క్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచిం చారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితు లపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రే ట్ ,బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నింది తులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడని చెప్పాలి. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలని కోరారు.కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధ తతో పనిచేస్తూ హత్య, హత్యాయత్నం, చీటింగ్ కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్‌కి సీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘ వేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, జోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్‌కు కేంద్రం మోకాలడ్డు.?



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై భారతీయ జనతా పార్టీవైఖరి వెల్లడించడంతో సమన్వయం లోపించింది. ఇతర వెనుకబడిన తరగతుల అభ్యున్నతి, సంక్షేమం విష యంలో మొదటి నుంచి సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్న కమలదళం.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించాలా.. లేక వ్యతిరేకించాలా.. ఈ రెండూ కాకుండా మధ్యేమార్గంగా తటస్థంగా ఉండాలా అన్న విషయంపై ఎలాంటి స్పష్టత లేకుండానే అసెంబ్లీలో తీర్మానాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. కానీ ఆ తర్వాతే అసలు కథ మొదలైంది.బీఆర్ఎస్ హయాంలో నాడు అలా..! బీసీ రిజర్వేషన్ల విషయంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీలను బీసీల జాబితాలో చేర్చడాన్ని బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతి రేకించారు. జాతీయ నాయకత్వం సైతం తాము అధికా రంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ ఆ పార్టీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా స్వయంగా ప్రకటించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ నేతలు అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీల్లో చేర్చడం ద్వారా బీసీలకు దక్కాల్సిన ప్రయోజనాలకు విఘాతం కల్గిస్తున్నారని దుయ్యబట్టారు. బీసీలకు జరిగే ఈ అన్యాయాన్ని తాము సహించబోమంటూ తీవ్రస్థాయిలో విరుచుకుప డ్డారు. బీసీ జాబితాలో ముస్లింలను తొలగించి ప్రతిపాద నలు పంపిస్తే వాటికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపు తుందని బీజేపీ నేతలు అప్పట్లో ప్రకటించారు. అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో నాడు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు భిన్న వైఖరి అవలంబించడంతో నాటి బీఆర్ఎస్ సర్కారు కేంద్రానికి పంపించిన రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదన అటకెక్కిందితెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత కుల గణన జరిపి, బీసీ కులాల లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో ముస్లిం జనాభాలో దాదాపు 80% మందిని బీసీలుగా చూపిం చడంతో బీజేపీ నేతలు మరోసారి అగ్గిమీద గుగ్గిలమ య్యారు. గతంలో బీఆర్ఎస్, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ కూడా మైనారిటీల మెప్పు కోసం బీసీలకు అన్యాయం చేస్తున్నాయంటూ బండి సంజయ్ వంటి నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం కులగణనతో సరిపెట్టకుండా, ఆ గణాంకాలను ఆధారంగా చేసుకుని బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 28-29 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం సైతం చేసింది. విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ ఈ రిజర్వేషన్ల పెంపు అమలవుతు ందని, ఇదొక విప్లవా త్మక నిర్ణయమని ఆ పార్టీ నేతలు ఎక్కడికక్కడ సంబరాలు చేసుకుంటున్నారు. అగ్రవర్ణాలకు చెందిన నేతలైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇంత చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే, తాను బీసీని అని చెప్పుకునే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రిజర్వేషన్ల పెంపును పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టాలని కాంగ్రెస్ ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ రాజకీయంగా మాత్రమే కాదు.. విధానపరంగానూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. 'మతం' ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ వాదన. రిజర్వేషన్లు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ అసమానతల ఆధారంగా కల్పించారని, సామాజిక అసమానతలకు 'కుల వివక్ష' ఒక కారణమని విశ్లేషిస్తున్నారు. సాంకేతికంగా 'కులం' అన్నదే లేని మతంలో కుల ఆధారిత రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నది కమలదళం నేతల ప్రశ్న. ముస్లింలలో ఆర్థికంగా, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు ఉన్నప్పటికీ.. కుల వివక్ష, సామాజిక అసమానతలు ఉండవని.. అలాంటప్పుడు "కులం" ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదన్నది వారి వాదన. రిజర్వేషన్ల ఫలాలు అందుకోలేని అగ్రవర్ణాల కోసం "ఎకనమికల్లీ వీకర్ సెక్షన్ పేరుతో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలు, రిజర్వేషన్ ఫలాలు అందుకోలేకపోతున్న వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని తమ ప్రభుత్వమే ఇచ్చిందని బీజేపీ నేతలు గుర్తుచేస్తున్నారు. కానీ మైనారిటీ ఓట్ల మెప్పు కోసం ఆ వర్గాలకు చెందినవారిని బీసీల జాబితాలో చేర్చి బీఆర్ఎస్, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు బీసీలకు నిజానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తున్నాయన్నది కమలదళం నేతల వాదన.రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానం విషయంలో బీజేపీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై ఆ పార్టీ అగ్రనాయకత్వం అసహనం వ్యక్తం చేసింది. పార్టీ వైఖరి ఏంటో తెలుసుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడం తగదని కాస్త గట్టిగా క్లాస్ పీకినట్టు తెలిసింది. కొత్తగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన మల్క కొమురయ్య, అంజి రెడ్డిలను గురువారం ఢిల్లీలో బీజేపీ అగ్రనాయకత్వం దగ్గరకు రాష్ట్ర ముఖ్య నేతలు తీసుకెళ్లారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షులు అమిత్ షాను నేతలు కలిశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశం చర్చకురాగా.. "బీసీ రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మాత్రం అడ్డుకోవాల్సిందే" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నేతలు బయటికొచ్చిన తర్వాత మీడియాకు వెల్లడించారు.అమిత్ షా స్పందన, బండి సంజయ్ వంటి నేతలు ముందు నుంచీ చేస్తున్న ప్రకటనలను బట్టి చూస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం యధాతథంగా ఆమోదించే ప్రసక్తే లేదని అర్థమవుతోంది. ముస్లింలను బీసీ జాబితా నుంచి తొలగిస్తే తప్ప ఈ తీర్మానానికి సైతం మోక్షం లభించే అవకాశం కనిపించడం లేదు..!

# మహిలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపిటా..

**- మాజి ఎంపీటీసీ పర్వతగిరి మహేశ్వరి**

**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు :**

మహిళసంఘాలకు పావుల వడ్డీకె కాంగ్రెస్ ప్రభుత్వం రుణాలు ఇస్తున్న సందర్బంగా ఆత్మకూరు మాజి ఎంపీటీసీ పర్వతగిరి మహేశ్వరి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో శనివారం మహిళా సంఘాల మహిళలు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహేశ్వరి మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపిటా వేస్తుందని మహిళల సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎన్నో సేవలు అందిస్తుందని తెలిపారు. మహిళ సంఘాల్లో మహిళలకు అతి తక్కువ వడ్డీకే రుణాలు అదితుందని మహిళా సంఘాలల్లో లేని మహిళలు 18 సంవత్సరాల నుండి పైబడిన మహిళలు మహిళా సంఘాల్లో చేరాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# తండ్రి బాటలో మహేష్ బాబు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

నిర్మాతల హీరో అని అప్పట్లో సూపర్ స్టార్ కృష్ణ ని పిలిచేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే నిర్మాతలకు కృష్ణ ఒక దేవుడు. ఒక సినిమా అట్టర్ ఫ్లాప్ అయితే, మరుసటి సినిమాకు అదే నిర్మాతను పిలిచి ఉచితంగా సినిమా చేసేవాడు. కృష్ణ పారితోషికం తీసుకోకుండా సినిమాలు చేస్తానని చెప్పినా అప్పట్లో కొంతమంది నిర్మాతలు 'మా దగ్గర కొబ్బరి కాయ కొట్టడానికి కూడా డబ్బులు లేవు సార్..ఏమి సినిమా తియ్యమంటారు చెప్పండి' అని అనేవారట. అప్పుడు కృష్ణ తానే ఫైనాన్షియర్స్‌ని పిలిపించి, ఇతనికి డబ్బులు ఇవ్వండయ్యా.., నేను గ్యారంటీగా ఉంటాను అని సంతకాలు పెట్టేవాడట. అలా నష్టపోయిన నిర్మాతలతో సినిమాలు చేసి, వాళ్లకు సూపర్ హిట్స్‌ని అందించి వాళ్ళ జీవితాలను నిలబెట్టాడు. అలాంటి వాళ్లంతా ఇప్పుడు ఇండస్ట్రీ లో ఉన్నత స్థాయిలో ఉన్నారు. దేశంలో ఏ హీరో అయినా ఇలా ఉంటాడా చెప్పండి?.కృష్ణ లాంటి అతి మంచి తనం చూపించక పోయిన, ఆయన తనయుడు సూపర్ స్టార్ మహేష్ బాబు చాలా కాలం నుండి నిర్మాతలను ఆదుకునేందుకు ఒక సరికొత్త పద్దతిని అనుసరిస్తున్నాడు. స్టార్ హీరోలందరూ అడ్వాన్స్ ఇస్తే కానీ డేట్స్ ఇవ్వని పరిస్థితి ఉన్న ఈరోజుల్లో, మహేష్ బాబు ఒక్క రూపాయి అడ్వాన్స్ కూడా తీసుకోకుండా సినిమాలు చేస్తున్నాడట. దూకుడు నుండి ఆయన ఇదే ఫార్ములా ని అనుసరిస్తూ ఉన్నాడు. సినిమా కి బిజినెస్ జరిగి, అది విడుదలై సూపర్ హిట్ అయిన తర్వాత మాత్రమే ఆయన వచ్చే లాభాల్లో వాటాలు తీసుకుంటాడట. నష్టాలు వస్తే తీసుకోడట. ఇప్పుడు రాజమౌళితో చేస్తున్న సినిమా విషయంలో కూడా ఆయన ఇదే ఫార్ములాని అనుసరిస్తున్నాడు. సినిమా విడుదలై సూపర్ హిట్ అయ్యాక లాభాల్లో 35 శాతం మహేష్‌కి వెళ్తుంది. ఈ సినిమా బంపర్ హిట్ అయితే మహేష్ బాబుకు వందల కోట్ల రూపాయిలు వచ్చి చేరుతాయి.ఫ్లాప్ అయినా కూడా వస్తాయి కానీ, అది చాలా తక్కువ మొత్తంలో మాత్రమే ఉంటుందట. మహేష్ బాబు లాగా మిగతా హీరోలు ఎందుకు చేయకూడదు?, నిర్మాతల మేలు కోరి అడ్వాన్స్ తీసుకోకుండా ఉండలేరా. ఒక హీరోకి అడ్వాన్స్ ఇస్తే, సదరు నిర్మాత ఆ సినిమా పూర్తి అయ్యి బిజినెస్ జరిగే వరకు వడ్డీలు కడుతూ ఉండాలి, ఎంత నష్టం మీరే ఆలోచించండి?, అదే హీరోలు అడ్వాన్స్ తీసుకోకుండా చేస్తే నిర్మాతకు బోలెడంత ఒత్తిడి తగ్గుతుంది. నిర్మాత లేనిదే సినిమా లేదు, సినిమా ఇండస్ట్రీ లేదు. నిర్మాత దేవుడితో సమానం అంటారు, మన మానవ జాతి మనుగడకు రైతు ఎంత ముఖ్యమో, సినీ ఇండస్ట్రీకి నిర్మాత కూడా అంతే ముఖ్యం. అలాంటి నిర్మాతను మహేష్ బాబు తరహాలో అలోచించి ఇతర స్టార్ హీరోలు కూడా అనుసరిస్తారో లేదో చూడాలి.

# ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

## గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి



**వరంగల్, తెలంగాణముచ్చట్లు :** ప్రభుత్వం కల్పించిన ప్లాట్లు లేఔట్ల క్రమబద్ధీకరణ సువర్ణ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పురోగతి, నాన్ కమర్షియల్‌గా అనుమతి పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న భవనాల గుర్తింపు, నాలాల విస్తరణ, ఎన్క్రోచ్మెంట్ల తొలగింపు తదితరాంశాలపై పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్న ప్లాట్ల, నాన్ లే అవుట్‌లకు ఈనెల 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25% రాయితీకి అవకాశం కల్పించిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాట్ల కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా ఈ నెల 31తేదీలోగాఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25% రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఎల్లారీస్ కొరకు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్రెగ్యులరైజేషన్ కొరకు సంబంధించి ఏదైనా సలహా కోసం జిడబ్ల్యుఎంసి వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పది హెల్ప్ డెస్క్ లలో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కేవలం ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని మేయర్ కోరారు. అర్హులైన వారికి ఆర్పీల ద్వారా ప్రతిరోజు ఫోన్ ద్వారా గుర్తు చేస్తూ వారిలో అవగాహన కల్పించిప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలన్నారు.క్రమబద్ధీకరించనిప్లాట్లల్లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని తెలిపారు.జిడబ్ల్యూఎంసీ పరిధిలో లక్ష ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రాగా 68 వేలు ఆమోదం పొంది, 3 వేల మంది ఫీజు కట్టారని, 1200 మందికి ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు ఇవ్వడం జరిగిందన్నారు. బల్దియా వ్యాప్తంగా గృహ వినియోగానికి అనుమతులు పొంది కమర్షియల్ గా వియోగించుకుంటున్న భవనాలను నియమించిన బృందాల ఆధ్వర్యంలో గుర్తించి వాటి పన్నును రివైజ్ చేయాలని, ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని, మేయర్ ఈ సందర్భంగా అధికారులను కోరారు. వచ్చే వర్షాకాలంలో నగర ముంపు నివారణ నిమిత్తం చేపట్టే చర్యలలో భాగంగాహన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నియమించిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ఏప్రిల్ 15వ తేదీ నుండి గ్రేటర్ వరంగల్ లోని ప్రధాన నాలాలను విస్తరణ చేయడంతో పాటు నాలాలకిరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని మేయర్ ఆదేశించారు.ఈ సమావేశంలో బల్దియా సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, నశ్రీన్బానో, ఇంచార్జిఇర్షాద్, రజిత, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ విగ్రహం కోసం రూ.లక్ష విరాళం

**కూకట్‌పల్లి తెలంగాణ ముచ్చట్లు :** కూకట్పల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం కోసం కూకట్పల్లి వాస్తవ్యులు మర్యాద అశోక్ రమా దేవిలు లక్ష రూపాయలు విరాళాన్ని శనివారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ తులసి రావు తదితరులు పాల్గొన్నారు.



# రహదారుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:** సిద్దిపేట- ఎల్కతుర్తి జాతీయ రహదారి 765డీజీ పరిధిలో జిల్లాకు సంబంధించి నిర్మాణంలో ఉన్న రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సిద్దిపేట- ఎల్కతుర్తి మార్గంలో జాతీయ రహదారి నిర్మాణ పనులపై జాతీయ రహదారుల శాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట- ఎల్కతుర్తి వరకు 63.64 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణ ప్రాజెక్టు ఉండగా హనుమకొండ జిల్లా పరిధిలో ఉన్న 17.5 కిలోమీటర్లలో ఇప్పటివరకు 16.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తయిందని జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. ఎల్కతుర్తి, ముల్కనూర్ పరిధిలో ఒక్క కిలోమీటర్ దూరం వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. జిల్లా పరిధిలో ఉన్న ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులు మొత్తం మే నాటికి పూర్తవుతాయని అధికారులు తెలుపగా ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రహదారి వెంట ఇరువైపులా మొక్కలను నాటడంతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జాతీయ రహదారుల శాఖ డీఈఈ మనోహర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, విద్యుత్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సుందరీకరణ పనులను పూర్తి చేయండి..

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను ఏప్రిల్ 14వ తేదీ నాటికి పూర్తి చేయా లని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో కుడా వైస్ ఛైర్మెన్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్ లతో కలిసి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై కుడా, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జంక్షన్ చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం, పచ్చదనం కోసం లాన్, మొక్కలు నాటడం, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజ్ నిర్మాణం, తదితర పనులు నాణ్యతగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి..

అంగన్వాడీ కేంద్రాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అంగన్వాడీ కేంద్రాల భవనాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మరమ్మతు పనుల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటి వరకూ



చేపట్టిన అభివృద్ధి, ఇతర వసతుల కల్పనకు సంబంధించిన పనుల పురోగతి, పనులను పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి పనులపై డాక్యుమెంట్ చేయాలని ముగ్గురు సీడీపీవోలను కలెక్టర్ ఆదేశించారు. పురోగతి లో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆలస్యం చేయకుండా పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మరమ్మతులు, కనీస సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందజేస్తే నిధులు మంజూరు చేయన్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర శాఖల అధికారులు, సీడీ పీవోలు, పాల్గొన్నారు.

### మిషన్ వాత్సల్య పథకం అర్హుల జాబితా సిద్ధం చేయాలి

మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో రెండు వందల పదహారు మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లాలో మిషన్ వాత్సల్య పథకానికి 7 కేటగిరీలలో ఎంపికచేసామని, ఎంపిక ప్రక్రియ గ్రామ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ప్రాజెక్ట్ స్థాయిలో ఐసిడిఎస్ సిడిపివో సూక్ష్మ పరిశీలన, సామాజిక దర్యాప్తు నివేదిక అనంతరం నివేదికను, సంబంధిత అర్హులను బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టి, జిల్లా స్థాయి స్పాన్సర్షిప్ కమిటీ ఆమోదించగా అర్హులను ఎంపిక చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఎంపిక చేసే జాబితాలో తల్లితండ్రులు లేని బాలబాలికలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు, తల్లి లేదా తండ్రి ఇరువురు వదిలేయగా సంరక్షకుల వద్ద ఆశ్రయం పొందుతున్న వారికి,వితంతు మహిళలు, రక్షణ సంరక్షణ విద్యా వైద్య పోషకాహార అవసరతలు ఉన్న బాల బాలికలను గుర్తించి అర్హులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సీడీపీఓలు ఎం విశ్వజ, కె స్వాతి, స్వరూప,బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్. అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, సోషల్ వర్కర్లు ఎం. శ్రీనివాసులు,జి సునీత,ఎస్ చైతన్య,ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా కాజీపేట్‌లోని డీజిల్ లోకో షెడ్‌లో క్షయ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. లోకో షెడ్‌లో పని చేస్తున్న దాదాపు 400 మంది సిబ్బంది ఈ సదస్సుకు హాజరు అయ్యారు. ఈ సదస్సులో టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇందు కోసం ప్రతి ఒక్కరు క్షయ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పట్టణ ఆరోగ్య కేంద్రం కు వెళ్ళి తెమడ పరీక్ష చేయించుకోవాలని, ఒకవేళ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు నిక్షయ్ పోషణ యోజన ద్వారా మంచి పోషకాహారం తీసుకోవడానికి పోషణార్థం ప్రతినెల 1000 రూపాయలు చొప్పున ఆరు నెలలు వారి యొక్క బ్యాంకు ఖాతాలోనే నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అశ్రద్ధ చేయకుండా మందులు వాడినట్లైతే పూర్తిగా నయం అవుతుందన్నారు.కార్యక్రమంలో రైల్వే వైద్య అధికారి డాక్టర్ ధీరజ్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి వివిధ అంశాలపై అవగాహ న కలిగించారు. ఈ సదస్సులో సీనియర్ డీజిల్ లోకో షెడ్ వెంకట కుమార్, డాక్టర్ ధీరజ్ కుమార్, సోమిడి వైద్య అధికారి డాక్టర్ అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, జిల్లా క్షయ వ్యాధి సమన్వయ అధికారి సుష్మ , టీబి కోఆర్డినేటర్ పి కిరణ్ కుమార్ మరియు డి నగేష్ ,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీ విజయ్ సునీత, అంజమ్మ, సిఓ జ్యోతి పాల్గొన్నారు.

# నీటి సంక్షోభం ఏర్పడకుండా చూసుకోవాలి

**హనుమకొండ, తెలంగాణముచ్చట్లు :**

"ప్రపంచ నీటి దినోత్సవాన్ని" పురస్కరించుకొని భూగర్భ జల శాఖ, హనుమకొండ ఆధ్వర్యంలో జయగిరి గ్రామం, హసనపర్తి మండలంలోని గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణలో రైతులను ఉదేశించి జిల్లా భూగర్భ జల అధికారి శైలశ్రీ మల్లికా దేవి ప్రసంగించారు భూ ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీలకు దగ్గరలో పరిమితం చెయ్యాల్సిన అవసరాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిన నేపథ్యంలో నీటికి హిమనీనదాలకు గల సంబంధాన్ని, వర్షపు నీటిని సంరక్షించాల్సిన విధానాన్ని, ఇంకుడుగుంటలు, సేద్యపు నీటి కుంటలు నిర్మించి, నీటిని వినియోగించాల్సిన విధానం గురించి బావులు ఎండిపోయిన యెడల వాటిలోని పూడికను తొలగించి వర్షపు నీరు వృథా పోకుండా భూమిలోకి మళ్ళించాలని, రీచార్జే షాఫ్ట్ లను నిర్మించాలని, పంట మార్పిడి విధానాలను అవలంబించాలని, మెట్టపంటల సాగుకు మొగ్గు చూపాలని అన్నారు. భవిష్యత్‌లో నీటి సక్షోభం తలెత్తకుండా చేపట్టవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జలశాఖ హైడ్రోలోజిస్ట్ శృతి, పర్యవేక్షకులు ధరమ్ సింగ్, పాథశాల ప్రధాన ఉపాధ్యయులు శ్రీధర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో వినితకు పీహెచ్‌డీ ప్రదానం



**వర్ధన్నపేట,తెలంగాణముచ్చట్లు :**

వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన బడితపురం పద్మ ఉపేందర్ దంపతుల కుమార్తె వినిత చైతన్య యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసి అందులోనే రసాయన శాస్త్ర విభాగంలో సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యూయేషన్ ఆఫ్ సమ్ నావల్ పైరాజోల్, తాలజైన్ అండ్ క్వినోక్సిలిన్ డెరివేటివ్స్ అండ్ దెయిర్ మాలిక్యూలర్ డాకింగ్ స్టడీస్ అనే అంశంపై ప్రొఫెసర్ బి శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన చేసింది. పరిశోధన విజయవంతంగా పూర్తి చేయడంతో శనివారం హైదరాబాద్ లోని చైతన్య యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎన్ఐపిఈఆర్ గౌహతి డైరెక్టర్, పీ హెచ్ డి ఎఫ్ఆర్ఇఎస్ లండన్ డాక్టర్ యుఎస్ఎన్ మూర్తి, టూరిజం, షుగర్,లేబర్, ఎంప్లాయిమెంట్ మాజీ మంత్రి ఈ పెద్దిరెడ్డి చేతుల మీదుగా వినితకు పీహెచ్‌డి పట్టా అందజేశారు. యూనివర్సిటీ ఛాన్సలర్సి డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి, చీఫ్ అడ్మనిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రతా సంరక్షణలో సెక్యూరిటీ గార్డుల విధులు భేష్: సీఐ



**కూకట్‌పల్లి తెలంగాణ ముచ్చట్లు :** వ్యక్తులు, ఆస్తుల సంరక్షణ కోసం చేపట్టేటువంటి భద్రతాపరమైన చర్యలు చేపట్టడాన్నే సెక్యూరిటీ గార్డ్ అనే పదానికి అర్థం వస్తుందని, భద్రతాపరమైన విషయాల్లో అన్ని హంగులలో శిక్షణ పొందుతూ సంస్థలకు చేస్తున్న సేవల ద్వారా యాక్షన్ గ్రూప్ మరింత ముందుకు సాగాలని కోరుకుంటూ అభినందిస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు. బాలానగర్‌లోని ఎస్ఎంఆర్ వినయ్ క్యాపిటల్ భవనంలో యాక్షన్ గ్రూప్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న వారు విధినిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని, అదే సమయంలో సమాచార సేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని అన్నారు. కేవలం విధులు మాత్రమే నిర్వహించకుండా వారి కుటుంబంలోని పిల్లలు విషయమై కూడా తగిన చర్యలు తీసుకుంటూ ఒక కంట కనిపెట్టుకుని ఉండాలని అన్నారు. పోలీసులకు సెక్యూరిటీ గార్డ్ వ్యవస్థకు చాలా దగ్గరి సంబంధాలు ఉన్నాయని అన్నారు. సెక్యూ రిటీ కార్డులు సమయానికి విధుల్లో చేరి చాలా చురుకుగా వ్యవహరించినప్పుడే ఆ సంస్థకు పేరు వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరిని మర్యాదగా పలకరించాలని, ఏదైనా సంఘటన జరిగిన సమయంలో మొదట సెక్యూరిటీ యాజమాన్యానికి తర్వాత పోలీసులకు సమాచారం తక్షణమే ఇవ్వాల్సిన బాధ్యత సెక్యూరిటీపై ఉందని అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు చాలా పెరిగిపోతున్నాయని, ఈ ఉచ్చులో పడకుండా తగిన జాగ్రత్తలు పడాలని సూచించారు. ఫేక్ న్యూడ్ వీడియో కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సెక్యూరిటీ గార్డులు తమకు ఎక్కడ అనుమానం వచ్చిన నిలువరించే ప్రయత్నం చేసి ఉన్నతాధికారులకు తెలియజేయాలని కోరా రు. తోటి మహిళా సెక్యూరిటీ గార్డులతో మర్యాదగా నడుచుకోవాలని పిలుపు నిచ్చారు. సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న సంస్థ వారి వద్ద నుండి వసూలు చేస్తున్నటువంటి ఈఎస్ఐ, పిఎఫ్ డబ్బు జమా విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి సరిచూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా యాక్షన్ ఫోర్స్ సెక్యూరిటీ సంస్థ చైర్మన్ సుభానీ అబ్దుల్ మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డులు గానే ఉద్యోగాలు కాదు సెక్యూరిటీ గార్డుల పైన ఉన్నత ఉద్యోగాలు సైతం ఉన్నాయని, లక్షల్లో జీతాలు అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఫైర్ సేఫ్టీ యంత్రాలను ఎలా వాడాలో తప్పకుండా శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాత్రి వేళలో విధుల నిర్వహణలో సెక్యూరిటీ గార్డులు నిద్ర పోకుండా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫోర్స్ సెక్యూరిటీ సంస్థ డైరెక్టర్ అబ్దుల్ యూసుఫ్, బాలానగర్ ఎస్సై మహమ్మద్ హాజీ మియా, సెక్యూరిటీ సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలకు సీఎం స్టాలిన్ సన్మానం



**చెన్నై, తెలంగాణ ముచ్చట్లు :**

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్.సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ సుంకర (శంభీపూర్) రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో చెన్నైలో జేఏసీ ఫర్ ఫేర్ డీలిమిటేషన్ పేరుతో శనివారం సమావేశం జరిగింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ అఖిల పక్ష సమావేశం ఏర్పాటైంది.ఐటీసీ గ్రాండ్ చోళా హోటల్‌లో జరిగిన ఈ సమావేశానికి హాజరైన సంద ర్భంగా స్టాలిన్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీలు రవిచంద్ర,సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ వినోద్ కుమార్,ఎమ్మెల్సీ రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలను బహుకరించారు.ఈ సందర్భంగా స్టాలిన్ వెంట ఆయన కుమారుడు,ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్,ఎంపీలు దయానిధి మారన్,కనుమొళి, తదితర ప్రముఖులు ఉన్నారు.

# బిఆర్ఎస్వి నాయకుల అరెస్ట్



**చిన్నకోడూరు, తెలంగాణ ముచ్చట్లు :**

మండల బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు తెల్లవారుజామునే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జ రాజు మాట్లాడుతూ పోలీస్‌లను అడ్డం పెట్టుకొని ప్రభుత్వన్ని నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ కాలేజీలకు 6000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలన్నారు. విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వానికి విన్నవించుకుంటమంటే పోలీసులతో అక్రమ అరెస్టులు చేపిస్తున్నారన్నారు. ఇప్పటికే బీటెక్,బీఫార్మసీ పాసైనా విద్యార్థులకు మొత్తం ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామంటు కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. గత 15 నెలలుగా కాలేజీలకు చిల్లి గవ్వ కూడా ఇవ్వని ఈ ప్రభుత్వం విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తున్నటువంటి మమ్మల్ని ని అక్రమ అరెస్ట్ చేయడం సరి కాదని అన్నారు. అరెస్టు చేసిన వారిలో టిఆర్ఎస్వి మండల ప్రధాన కార్యదర్శి పడిగే లింగం, నియోజకవర్గం బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి భానుచందర్, మండల ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, రంజిత్, సాయి పలువురు ఉన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**మొగుళ్లపల్లి తెలంగాణ ముచ్చట్లు :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు వ్రాసి అలసటతో బయటికి వస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు..అమ్మ ఆదర్శ కమిటీ విద్యా చైర్మన్ చిలుకూరి కరుణ-దేవేందర్ రెడ్డి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కష్టంతో కాకుండా..ఇష్టపడి చదివి..10లో రాణించి..ఉన్నత స్థాయికి ఎదిగి..దేశానికి సేవ చేసే స్థాయిలో..ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినీ, విద్యార్థులకు చిలుకూరి కరుణ-దేవేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డ్యాగ రమేష్, గూడూరి తిరుపతిరెడ్డి, జన్నే రవీందర్, వడ్డేపల్లి రంజిత్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**హన్మకొండ, తెలంగాణముచ్చట్లు :**


తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది ముఖ్యంగా కండక్టర్ డ్రైవర్లు ఈ వేసవి కాలంలో వారి ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ వారి విధులను క్రమం తప్పకుండా నిర్వహించడానికి వేసవికాలంలో ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన అన్ని డిపోల మేనేజర్ల సమీక్ష సమావేశంలో ఈ 'వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు' కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కే .భాను కిరణ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్, ఏ రవీంద్రరావు అకౌంట్ ఆఫీసర్, పి అర్పిత పర్సనల్ ఆఫీసర్, 9 డిపోల డిపో మేనేజర్లు, ట్రాఫిక్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

# జల వనరులను సంరక్షించుకోవాలి

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

నీటిని పొదుపు చేయడం మన అందరి సామాజిక బాధ్యత అని వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో నీటి వినియోగం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శుద్ధిచేసిన చేసిన నీరు అడగడం మన హక్కు, నీటిని వృధా దుర్వినియోగం చేయరాదని పిల్లలచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ నీటి దినోత్సవం జరుపుకుంటారని, నీటి సంరక్షణ, నిర్వహణ, అందరికీ తాగు నీరు అందిం చాల్సిన బాధ్యతపై ప్రజల్లో అవగాహన పెంచడం దీని లక్ష్యమన్నారు. మరోవైపు,వినియోగదారుల హక్కులు మనకు నాణ్యమైన సేవలు,సరైన ధరలు,మోసపోకుండా ఉండే హామీ కల్పించే హక్కులను గుర్తు చేస్తాయని తెలి పారు.ఈ రెండు అంశాలను కలిపి చూస్తే, శుద్ధమైన తాగు నీరు పొందటం విని యోగదారుల ప్రాథమిక హక్కుల్లో ఒకటి. నీటి ప్రాముఖ్యత, వినియోగదారుల హక్కులు, శుభ్రమైన నీరు ప్రాథమిక హక్కు,ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, శుద్ధమైన తాగునీరు లభించకపోవడం వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ది ఆరోగ్యపరంగా ఒక వినియోగదారుల హక్కు అని ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందకపోతే,ప్రభుత్వం, ప్రైవేట్ కంపెనీలు బాధ్యత వహించాలని,నీటి ధరలు, మోసపూ రిత వ్యాపారం చేయరాదని కొన్ని ప్రైవేట్ సంస్థలు అధిక ధరలకు నీటిని విక్రయించడం, నకిలీ బ్రాండ్ల ద్వారా మోసం చేయడం జరుగుతోందని తెలిపారు. వినియోగ దారులుగా మన హక్కులను తెలుసుకుని, ఐఎస్ఐ లేదా బిఐఎస్ ప్రమాణాలు ఉన్న బ్రాండ్‌లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. నీటి అధిక వినియోగంలో బాధ్యతైన వినియోగం చేయాలి నీటిని నిర్లక్ష్యంగా వాడటం వలన భవిష్యత్తు తరాలకు అందు బాటులో లేకపోవచ్చన్నారు. వినియోగదా రులుగా మన బాధ్యత ఏమిటంటే, అనవసర మైన నీటి వాడకాన్ని తగ్గించడం,రీసైక్లింగ్ చేయడం, పర్యావరణానికి హాని కలిగించే పరిశ్రమలను మనం ప్రశ్నించడం అని గుర్తు చేశారు. వినియోగదారుల హక్కుల సంఘాలు, ప్రభుత్వ సంస్థలు కలిసి నాణ్యమైన నీటి సరఫరాకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్నలు అడిగి, నీటి సరఫరా నాణ్యతపై సమాచారం పొందాల న్నారు. వినియోగ దారులుగా సహేతుకమైన ధరలు,శుద్ధమైన నీటి వితరణ,అవినీతి రహిత నీటి మేనేజ్ మెంట్ కోసం మనం బాధ్యతగా కృషి చేయాలని,నీరు జీవితానికి ఆధారం, దాన్ని కేవలం ఒక వనరుగా కాకుండా, హక్కుగా గుర్తించాలని చెప్పారు. శుద్ధమైన తాగు నీరు






అందుబాటులో ఉంచడం ప్రభుత్వ బాధ్యత,దీన్ని వినియోగదారులు అడిగే హక్కు కలిగి ఉన్నారని,మన హక్కులను తెలుసుకొని, నీటి పరిరక్షణ కోసం సమాజంగా ముందుకు రావాలని కోరారు.

**నర్సంపేటలో..**

**నర్సంపేట తెలంగాణ ముచ్చట్లు :**

నర్సంపేట మున్సిపాలిటీలో, ప్రతిభ స్వచ్ఛంద సేవా సంస్థ, మునిసిపాలిటీ జిల్లా నీటిపా రుదలశాఖ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ పట్టణీకరణ వల్ల అడవులు నశించి పోయి భూమి అంతా సిమెంటు కాంక్రీట్ జంగల్‌గా మారి భూమిలో నీరు ఇంకిపోకుండ అయ్యి భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతున్నాయని అన్నారు. దీనికి జాగ్రత్తలు వహిస్తూ ప్రతి ఒక్క ఇంటి నిర్మాణంలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఉన్నారు. ప్రతిభ సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఈ భూమి మీద ఏడు పాళ్లు నీళ్లు మూడు పాళ్ళు భూమి ఉన్నప్పటికీ 97.5 శాతం సముద్రాల్లోని పనికి రాని ఉప్పు నీరే అనీ, మనకు పనికొచ్చే నీరు రెండున్నర శాతం మాత్రమే అందులో కూడా ఒక్క శాతం మాత్రమే భూమి ఉపరితలంలో నదులు సరస్సులలో ఉన్నాయని మిగతావి పొగమం చు, మంచు పర్వతాలు అన్నారు ఆ నీటిని కూడా వర్షం వచ్చినప్పుడు వాటిని ఇంకుడు గుంతలు చెక్ డ్యాములు ప్రాజెక్టులు చెరువులు కుంటలు ద్వారా నిలువ ఉంచు కోలేక ఎక్కువ శాతం వృధాగా సముద్రంలో కలిసిపోతున్నయని అన్నారు. కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ ,మున్సిపాలిటీ మేనేజర్ సంపత్ కుమార్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ రాజు, సీనియర్ అసిస్టెంట్ సూర్యతేజ, జూని యర్ అసిస్టెంట్ శివ టెక్నికల్ ఆఫీసర్ నర్సిం గరావు, ప్రతిభ సంస్థ నుండి వెంకటేశ్వర్లు విని యోగదారుల జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మున్సిపాలిటీ సిబ్బంది ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

**వర్ధన్నపేటలో..**

**వర్ధన్నపేట, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని బాలవికాస ప్రతినిధి పిట్టల రాణి సూచించారు. శనివారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాలవికాస స్వచ్ఛంద సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఇల్లంద గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ చేపట్టి వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై మానవ హారంగా ఏర్పడి నీటిని సంరక్షించుకుంటామని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ ప్రాణ వాయువు తర్వాత నీరే మనకు ప్రాణాధారమని మనకు ఉన్న నీరు పరిమితమని, జలాన్ని వృధా చేయకుండా పరిమితంగా వాడుకోవాలని తెలి పారు. అదేవిదంగా నీటి కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ విచారణను వేగవంతం చేయండి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**పర్వతగిరి, తెలంగాణ ముచ్చట్లు :**పర్వతగిరి రిజర్వాయర్ పనులపై విజిలెన్స్ విచారణను వేగవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం అసెంబ్లీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పర్వతగిరి మండల కేంద్రంలో పెద్ద చెరువును రిజర్వాయర్‌గా చేశారని,రిజర్వాయర్ నిర్మాణంలో అవకతవకలకు పాల్పడి నాసిరకం పనులు చేసి 80 లక్షల రూపాయల బిల్లులు తీసుకున్నారని ఈ విషయం పట్ల గతంలోనే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశామన్నారు.అది ఇంకా విచారణలో ఉంద . పర్వతగిరి రిజర్వాయర్ కింద ఆయకట్టు సుమారు 2500 నుంచి 3000 ఎకరాలు వరి పంట సాగులో ఉంది.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో దీన్ని గుర్తించలేక పోగా భూమి అంతా అన్యాక్రాంతం అయ్యింద న్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్స రాలలో చేసిన పాపాలను మోస్తూ వస్తున్న కాంగ్రె స్ ప్రభుత్వం అన్ని సరిచేసే పనిలో ఉందన్నారు. దయచేసి అధ్యక్ష మీ ద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్తున్న వారు త్వరలోనే దీని పైన స్పందించి దర్యాప్తు ముమ్మరం చేయించి రైతులకు న్యాయం చేసి రిజర్వాయర్ ఆయకట్టును కాపాడాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పీకర్‌ను కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**కుత్బుల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కందాడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, గోపాల్ రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్ పాల్గొన్నారు.

# సుప్రియకు టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్

**వర్ధన్నపేట, తెలంగాణ ముచ్చట్లు :**

టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డు కొండేటి సుప్రియకు దక్కింది. శనివారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని చైతన్య కాలేజ్‌లో నిర్వహించిన 13వ స్నాతకోత్సవంలో వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు కొండేటి శ్రీనివాస్ సువర్ణ దంపతుల కూతురు కొండేటి సుప్రియకు బెస్ట్ టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేం దర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, డాక్టర్ మూర్తి (ఎఫ్ఆర్ఈఎస్ లండన్)లు హాజరయ్యారు. కాగా అవార్డును అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సుప్రియ తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురుకు గోల్డ్ మెడల్ దక్కడం సంతోషంగా ఉందని భవిష్యత్‌లో చదువులో మరింతగా రాణించి ఉన్నతమైన స్థానాన్ని పొందాలని అకాంక్షించారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in